నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 24 ఏప్రిల్ 2025 15 పేజీలు

# చదువులకు టాటా...

# ఆటలకు.. సైసై...

## - నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

సూర్య, హుజురాబాద్.



2024-2025 విద్యా సంవ త్సరానికి ఈనెల 23వ తేదీ బుధవారం చివరి రోజు కావ డంతో సంవత్సరం అంతా చదివిన చదువుకు పిల్లలు టాటా చెబుతూ ఆటలకు సై సై అంటూ అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య తమ ప్రగతి పత్రాలను తీసుకుని సంతోషంగా ఇంటికి వెళ్లారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు పని దినాలు గా 229 రోజులు వచ్చాయి. సంవ త్సరం పాటు విద్యార్థులు ఎఫ్ఏ పరీక్షలు నాలుగు ఎస్సే పరీక్షలు రెండు రాశారు. చివరి రోజు కావడంతో ప్రతి పాఠశాలలో ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ తోపాటు తల్లిదం డ్రులతో సమావేశం నిర్వహించారు.

2లో

# సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

సూర్య- సుల్తానాబాద్

- ఏసీబీకి చిక్కిన ఎస్సారెస్పీకి ఇద్దరు ఉద్యోగులు
- కార్యాలయ ఉద్యోగే పట్టించిన వైనం

2లో



## ఇంటర్ ఫలితాలలో

# తేజస్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో










# చదువులకు టాటా..... ఆటలకు సై సై....

**సూర్య, హుజురాబాద్.**

మరికొన్ని పాఠశాలలు గ్రాడ్యుయేషన్ డేలు జరుపుకున్నాయి. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లలకు ప్రత్యేకమైన డ్రెస్సులు ఇచ్చి వాటి తో పాస్ సర్టిఫికెట్లను అందజేశారు మరికొన్ని



పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బుధవారం తో ముగిసిన విద్యా సంవత్సరం తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభమవుతాయి. వేసవి ఎండలు మే రాకముందే బాగా ఉండడంతో సెలవుల్లో పిల్లల్ని జాగ్రత్తగా ఉంచాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. వేసవి సెలవులను పిల్లలకు ఒక శిక్షగా కాకుండా కొత్త విషయాలను నేర్చుకునే విధంగా తల్లిదండ్రులు వారికి నచ్చిన అంశాల్లో శిక్షణ ఇప్పిస్తే బాగుంటుంది. ఉదయం 9 గంటల తర్వాత సాయంత్రం ఐదు గంటల ముందు పిల్లలని బయటకు పంపిస్తే ఎండ వేడిమికి డిహైడ్రేషన్ అయ్యే అవకాశం ఉంటుంది. పిల్లలను ఈ వేసవి సెలవుల్లో చిత్రలేఖనం డాన్స్ క్రికెట్ క్యారం బోర్డ్ చెస్ స్విమ్మింగ్ కరాటే లాంటి వాటిలో చేర్పిస్తే వేసవి సెలవుల కు ప్రయోజనం కలుగుతుంది.

**పిల్లలకి ఇష్టమైన వాటిలో కోచింగ్ ఇప్పించాలి**
**విజయ లత ( టీచర్ )**



వేసవి సెలవులను పిల్లలను వృధాగా గడప కుండా వారికి భవిష్య త్తులో అవసరమయ్యే ఇష్టమయ్యే అంశాలను తెలుసుకొని వాటిలో కోచింగ్ ఇప్పిస్తే వారి భవిష్యత్తుకు ఉపయోగ పడతాయని హుజురాబాద్ కు చెందిన ఉపాధ్యా యురాలు సాదుల విజయలత అన్నారు.

# ఇంటర్ ఫలితాలలో తేజస్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో తేజస్ జూని యర్ కాలేజ్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాదించారని తేజస్ డిఫెన్స్అ కాడమీ చైర్మన్ సి. హెచ్ .సతీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. JR.MPC లో ఎ. శ్రీవర్ధన్ (466), బి. రిషిత్ యాదవ్ (466), ఎం.వర్షిత్ (465),ఎ. నందిశ్వర్ (464),ఎ. విట్టల్ (462),Jr.CEC లో బి. రామ్‌చరన్ (490),జి. రాజేందర్ (483) , Sr.MPC లో కె. మారుతి (993),Sr.BIPC లో ఎ. పార్వరములు (969) , Sr.CEC లో ఎం.మనోజ్ కుమార్(929) సాదించడం జరిగి ఒదని ఆయన తెలిపారు. MPC, BIPC, CEC గ్రూపులలో జూనియర్ కాలేజి నుండి ప్రతి సంవత్సరంరాష్ట్రస్థాయి మార్కులు సాదించడం జరిగింది. ఈ సంవత్సరం కూడా MPC, BIPC, CEC గ్రూపులలో రాష్ట్రస్థాయి మార్కులు సాదించడం జరిగింది. తేజస్ అకాడమీ లో COMPETITIVE SYLLABUS నేర్పిస్తూ 2000 కి పైగా విద్యార్థులను డిఫెన్స్ , కేంద్ర, రాష్ట్ర ప్రభత్వ ఉద్యోగాలు సాదించదమైనది అని తెలిపారు. 2025-26 విధ్యా సంవత్సరం నుండి బాలికల కొరకై ఇంటర్ తో పాటు డిఫెన్స్ ఉద్యోగాలు కోచింగ్, IIT , NEET కోచింగ్ ప్రారంబించడం జరిగుతుందనీ తెలిపారు అకాడమీలో అన్ని రకాల ఆట స్థలాలు కబడ్డి,ఖోఖో, బాస్కెట్ బాల్, క్రికెట్, వాలిబాల్ అన్ని రకాల SPORTS GROUNDS (COURTS) ఏర్పాటు చేయడం జరిగింది.ఒత్తిడి లేని చదువులతో ఉత్తమమైన మార్కులు, అత్యదిక ఉద్యోగాలు సాదించి. తెలంగాణలోనె అత్యదిక ఫలితాలు సాదించడం జరిగింది అని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

# ప్రమాదాలు జరుగుతున్న రోడ్లపైనే వరికుప్పలు, మక్కలు

**సూర్య, వీణవంక:**

ప్రమాదాలు జరుగుతున్న తెలిసే రైతులు రోడ్లపైనే వరి ధాన్యం, మక్కలు పోస్తున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో తరచూ జరుగుతూనే ఉంది. వివరాల ప్రకారం.... ఇటీవల గత నాలుగు నెలల క్రితమే నర్సింగాపూర్ నుండి ఆబాది జమ్మికుంట వరకు అలాగే వీణవంక నుంచి మామిడాల పల్లి వరకు వడ్ల కుప్పల కారణంగా అనేక మంది యువకులు, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న వేళ రైతులు తమ తీరును మార్చుకోకుండా రోడ్లపై వడ్లు, మక్కలు పోస్తూ అదే రోడ్లపై ట్రాక్టర్ సహాయంతో మక్కలు పట్టడం ద్వారా రవాణా వాహనదారుల కళ్ళలోకి ఆ దుమ్ము వెళ్లి అనేక అనారోగ్యాలకు గురవుతూ, ఆ దుమ్ము వలన ముందు వచ్చే వాహనాలు కనబడక అనేక ఆక్సిడెంట్లు జరుగుతూ ఆయా కుటుంబాలు ఆక్సిడెంట్ల పాలై ప్రాణాలు పోతూ



రోడ్డున పడుతున్నాయని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ వీణవంక మండల ఎమ్మార్వో, ఎస్ఐ లకు వినతి పత్రం అందజేశారు. రైతులు తమ సొంత పొలాల్లోనే వడ్లు, మక్కల కుప్పలు పోసుకోకునేలా దృష్టి సారిస్తూ వీటిపై కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. కడుపు నింపి ప్రాణం నిలబెట్టే రైతన్నే రాష్ట ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు. కొంత మంది మిల్లర్లు హమాలీ కూలీలతో కుమ్మక్కై వాహనాలు పొలాల్లోకి వెళితే చాలా దూరం ఇబ్బంది అవుతుందని హమాలీలకు కమిషన్ల ఆశచూపి ప్రజలు నిరంతరం ప్రయాణం చేసే రవాణా రోడ్లపై వడ్లను పోయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఇకనైనా రైతులు మేల్కొని రోడ్లపై వడ్లు, మక్కలు పోయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల రక్షణ బాగు కోసం కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రజల రైతులను కోరుకుంటుందని పేర్కొన్నారు. రైతులు పట్టించుకోని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై దీక్షలు, ధర్నాలు, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, కార్యదర్శి కుమార్, మండల కమిటి సభ్యులు సదానందం, నరేష్, పృథ్వీరాజ్, రాజు, వినోద్, రమేష్, వినయ్, అనిల్, శ్రావణ్ పాల్గొన్నారు.

# రాజన్న సేవలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పి నీరజ

**సూర్య, వేములవాడ: 2**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని గురువారం రాజన్న జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పి నీరజదర్శించుకున్నారు. ముందుగాజిల్లా జడ్జికి, వేములవాడ సబ్ కోర్టు జడ్జి అజయ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్మయి, ఆలయ ఈఓ కె వినోద్ లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు.ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు జిల్లా జడ్జికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జిస్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు



# సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగి తన పై అధికారులను ఏసీబీ కి పట్టించి శభాష్ అనిపించుకున్నాడు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయ ంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 20వేల రూపాయల లంచం తీసుకుంటుండగా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ డివిజన్ సిక్స్ సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్‌లు పట్టుబడ్డారు. అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఇజాజ్ సిక్ లీవ్ పెట్టగా, అది ధ్రువీకరించేందుకు అధికారులు 20వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఎస్సారెస్పీ కార్యాయలంలో దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.. కార్యాలయాల్లో అధికారులు ఇద్దరు అధికారులను అదుపు లోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలియజేశారు. నెల నెల జీతం తీసుకు ంటున్న ప్రభుత్వ అధికారులు లంచాలకు అలవాటు పడటం ఎంత వరకు సబబు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులపై ఏసీబీ దాడులు కొనసాగుతున్నా అధికారుల్లో మార్పు రావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య, చొప్పదండి**

స్త్రీలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, గర్భిణీలు అంగన్వాడీలో ఇచ్చే పోషకాహారం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి నెల ఆరోగ్య మహిళా కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు,పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సరస్వతి,డీసీపీఓ, మండల వైద్యాధికారి డా. కీర్తన,పోషణ అభియాన్, డీసీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో "అల్ఫోర్స్ "ప్రభంజనం

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపా ల్ రావు పేట ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయి




ర్యాంకులు సాధించారు.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బుర్ర తేజశ్రీ 463 /470 జి గౌతమి 456/470 ద్వితీయ సంవత్సరంలో ఎంపీ సీ విభాగంలో శ్రావ్య 992/1000 దీపిక 992/1000 నిక్షిప్త 990/1000 రశ్మిత 988/1000 అనన్య 986/1000 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినంది ంచారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్నతండ్రి పై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

**సూర్య ధర్మపురి:**


కన్న తండ్రి పై దాడి చేసిన సంఘటనలో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొసునూరుపల్లెకు చెందిన వేముల విక్రం రెడ్డి (31) కులం రెడ్డి అను వ్యక్తి తన తండ్రి వేముల సుకేందర్ రెడ్డిని రోకలి బండతో కొట్టి దాడి చేసి గాయపర్చగా వేముల సుకేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో భాగంగా వేముల విక్రంరెడ్డి ని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారంకు భూ భారతి చట్టం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - హన్మాజీపేటలో భూ భారతి అవగాహన సదస్సు

**సూర్య,వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారం కోసం భూ భారతి చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని,భూ భారతి చట్టం ద్వారా గతంలో ఉన్న సమస్యలకు ఒక పరిష్కారం మార్గం ఏర్పడుతుందన్నారు. భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని, ఆనాడు వ్యవసాయం దండగా ఉంటే రాజశేఖర్ రెడ్డి వ్యవసాయని పండగల చేసి చూపించాడన్నారు. రైతులకు మద్దతు ధర రైతు రుణమాఫీ ఆనాటి నుండే చేయడం జరిగిందనీ, గతంలో రుణమాఫీ పేరిట పావలా పావలా చేశారనీ తెలిపారు.కానీ ప్రజా ప్రభుత్వంలో 20 వేల కోట్ల పై చిలుకు రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందనీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500కి సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రజా ప్రతినిధులు మనం అమలు చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ, హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ పేర్కొన్నారు.హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఇబ్బందులు ఎదురైతే నేనూ, కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు అందించిన సన్నపు వడ్లకు బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. తద్వారా రైతులకు ఒక భరోసా కలుగుతుందని, గత ప్రభుత్వంలో పేదల భూములను అప్పనంగా కొట్టేశారన్నారు.ధరణిని అడ్డం పెట్టుకొని చాలా వరకు భూములను గ్రామాల్లో పట్టణాల్లో దోచుకున్నారని, ఆనాడు అధికారంలోకి రాగానే ధరణి బంగాలఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాట ప్రకారం నేడు భూభారతి తీసుకురావడం జరిగిందన్నారు.రాబోవు రోజుల్లో ప్రజా ప్రభుత్వంలో అందేజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని, గతంలో నేను ముమ్మాటికీ భారతీయుడిని అని గొప్ప ప్రగల్భాలు పలికిన వ్యక్తి కూడా న్యాయస్థానంకు తలవంచి 30 లక్షల చెల్లించారన్నారు.పొట్టొన్ని పొడుగుడు కొడితే పొడుగొన్ని పోచమ్మ కొట్టినట్లు ఇక్కడ కూడ అలాగే జరిగిందన్నారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలనీ,15 సంవత్సరాల తర్వాత అయినా న్యాయం గెలిచిందన్నారు.మన ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

# విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించాలి

### - ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి

**సూర్య, వేములవాడ**

సామాజిక బాధ్యతగా పాఠశాల స్థాయి నుండే పర్యావరణ పరిరక్షణ పట్లప్రతి విద్యార్థిలో సామాజిక స్పృహ రగిలించాలని పాఠశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల తలిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకస్మికంగా విచ్చేసిన ఆర్జేడి సమావేశ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్' కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వాములు కావడం సంతోషా





దాయకమన్నారు. పచ్చదనం పెంపొందిస్తూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి మొక్కకు జియో ట్యాగ్‌తో క్యూ ఆర్ కోడ్‌ను జనరేట్ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారంతో ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుంటూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. వేసవిలో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెద్దల పర్యవేక్షణ లేకుండా చెరువులు, బావుల వద్దకు వెళ్లకూడదని పాఠశాల లైబ్రరీ నుంచి తీసుకెళ్లిన పుస్తకాలను చదవాలని అభిరుచి ఉన్న అంశాల్లో శిక్షణ పొందాలని సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల నమోదుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. 6 నుండి 9వరకు ప్రతి తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురేసి విద్యార్థులకు స్వర్ణ రజత కాంస్య పతకాలను ప్రధానం చేశారు. అంతేగాక సిరిసిల్ల భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనల్లో పాల్గొన్న 40 మంది విద్యార్థులతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇరువురికి జ్ఞాపికలను ఆయన అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత మాట్లాడుతూ ఉన్నతాధికారులు సూచనలు, ఉపాధ్యాయులు గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో విద్యార్థులు ప్రయోజనాలు కలిగించే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీసీలో ఉత్తమ ఫలితాల సాధనకై అందరు కృషి చేసినట్లు చెప్పారు. ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ పోర్టల్ లో నేటి కార్యక్రమాలను అప్లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి స్వదేశ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బన్నాజీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లావణ్య, భారతి ఫౌండేషన్ బాధ్యురాలు దీక్ష, ఉపాధ్యాయులు మాధవి, తిరుపతి, ఝాన్సీ రాణి, శ్రీనివాస్, శశి లక్ష్మి, పద్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ 2.1 కోట్లు

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపును బుధవారం ఈవో కె వినోద్ రెడ్డి, సహాయ కమిషనర్ కార్యాలయ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్, ఎస్పీఎఫ్ సిబ్బంది పరిశీలనలో ఆలయ ఓపెన్ స్లాబ్‌లో నిర్వ హించారు. 29 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల, 1లక్ష 53 వేల 852, మిశ్రమ బంగారం 184 గ్రాములు, వెండి 12 కిలోల 300 గ్రాములుగా వచ్చినట్లు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి వెల్లడించారు. ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ వినూత్న ఆలోచన

### - మొదటి తరగతికి వెళ్ళే విద్యార్థులకు పట్టాలు ప్రధానం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని అంగన్వాడీ మొదటి సెంటర్‌లో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న నలిమేటి సుశీల పిల్లలకు తనదైన ముద్రను వేయాలని ఆలోచించి, పిల్లల్ని ఆకర్షించే విధంగా, అంగన్వాడీ నుంచి మొదటి తరగతి వెళ్ళే విద్యార్థులకు ఉన్నత చదువులు చదివి పట్టాలు పొందే గ్రాడ్యుయేట్స్ మాదిరిగా 10 మంది విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు.

## సీనియర్ సివిల్ జడ్జితో బార్ అసోసియేషన్ కలయిక

**సూర్య, వేములవాడ**



వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్‌ని బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సివిల్ జడ్జినీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పెంట రాజు, నాగుల సంపత్ కుమార్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రాజూరి రమేష్, బీమా మహేష్ బాబు, రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, నాయిమా నాసారి పాల్గొన్నారు.

## విద్యుత్ హెల్పరు పరామర్శించిన సెస్ డైరెక్టర్


**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో సెస్ సంస్థలో విద్యుత్ హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేష్ ప్రమాధవశాత్తు వారం రోజుల క్రితం విద్యుత్ స్థంభంపై నుండి కింద పడి గాయాలు కావడంతో చికిత్స పొందుతున్న నరేష్ను బుధవారం సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సెస్ సిబ్బంది పరామర్శించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ స్థంభంపై నుండి కింద పడిన విద్యుత్ హెల్పర్ నరేష్ ను వైద్య ఖర్చుల నిమిత్తం సెస్ సంస్థ పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎఈ కుమారస్వామి, సెస్ సిబ్బంది ప్రశాంత్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**



బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,కోనరావుపేట పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,పాక్స్ డైరెక్టర్ సత్య నారాయణ రావు, మాజీ సర్పంచ్ లు కేందే గంగాధర్,కదిరే శ్రీనివాస్, నాయకులు దొంతరవేని శ్రీనివాస్ గౌడ్, గున్నాల లక్ష్మణ్, రమణారెడ్డి, శ్రీనివాస్,యాస రాజాం,పోకల సంతోష్, ప్రవీణ్,తిరుపతి గౌడ్, శివతేజ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్

### - మొక్కను నాటిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**సూర్య బోయినపల్లి**



తమ పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని కరీంనగర్‌లోని వారి ఇంటి ఆవరణలో బోయినిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు శశికళమ్మ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటీ నాగయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి సెలవులను కళా నైపుణ్యంకు వినియోగించుకోవాలి

**సూర్య,రాయికల్**



వేసవి సెలవులను విద్యార్థులు చదువుతో పాటు, కళా నైపుణ్యం కోసం సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నరేందర్ అన్నారు. రాయికల్ మండలంలోని రామాజిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్య వార్షిక ప్రణాళికపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతూ 6నుండి9 తరగతుల విద్యార్థుల్లో ప్రథమ,ద్వితీయ శ్రేణి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినండిస్తూ, మెడల్స్ అందించి సన్మానించారు.అలాగే రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరైన విద్యార్థులను,ఇంగ్లీష్,పోషణ పక్వడ్ పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు మంచిగా సద్వినియోగం చేసుకోవాలని, టీవీ, సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలనీ సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన శ్రద్ధ చూపుతూ,జాగ్రత్తలు తీసుకోవాలనీ, వేసవి కాలంలో బావుల వెంట వెళ్లకుండా,ఎండల్లో తిరగకుండా చూడాలని ఆయన అన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వేసవిలో విద్యార్థులు సమయంను వృథా చేయకుండా మంచి పను లకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసరి రవి,ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్,విజయ్ కుమార్, కిరణ్, రమ, జ్యోతి,యశోద,ప్రతాప్ రెడ్డి,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతులకు పెద్ద మొత్తంలో సబ్సిడీతో ప్రోత్సాహం

**- ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి**

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలంలో ఆయిల్ పాం సాగును ప్రోత్సహించడానికి జిల్లాలోని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించరు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ బీర్పర్ మండలంలో ఇదివరకే 200 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగిందనీ కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై, డ్రిప్ పరికరాలను బిసి, సన్న చిన్న రైతులకు 90 శాతం ఎస్సీ, ఎస్టి రైతులకు 100 పర్సెంట్ సబ్సిడీ, ఓసి పెద్ద రైతులకు 80% సబ్సిడీ మీద అందించడం జరుగుతుందనీ తెలిపారు. అదే విధంగా ఆయిల్ పామ్ తోటల్లో మొదటి 3 సంవత్సరాలు వరి తప్ప మిగతా పత్తి, మొక్క జొన్న, పసుపు, అరటి, బొప్పాయి, కూరగాయలు అంతరపంటలుగా వేసుకోవచ్చని, తోట నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి సంవత్సరనికి రూ. 4200 చొప్పున 4 సంవత్సరాల వరకు రైతుకు ఇవ్వబడునని తెలిపారు.ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 21000 ఉందని, ఎకరానికి ప్రతి సంవత్సరం కనీసం రూ. 1,00,000 నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు.లోహియా కంపెనీ తరఫున సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎల్.రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ కొత్తగా చేపట్టే రైతులకు పంట సాగు గురించి వివరించారు.అదేవిధంగా ఇదివరకే పంట సాగు చేపట్టిన వారికి సలహాలు సూచనలు తెలియజేశారు. బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ నెలకొలపుతున్నామని, రైతు పండించిన గెలలని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయబడునని తెలిపారు. మండల ఏ.ఈ.ఓ శిరీష మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. రైతులు మట్టి నమూనా పరీక్ష నివేదికను అనుసరించి ఎరువులు వేయాలని తెలిపారు.ఇట్టి సమావేశంలో గ్రామ కార్యదర్శి రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించాలి

**- యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న**

**సూర్య ఇబ్రహీంపట్నం**



కొనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించుకోవలని జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. బుధవారం మండలోని వేములకుర్తి గ్రామంలో సహకార సంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,స్దానిక నాయకులతొ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని,ప్రభుత్వం అందిస్తున్న 2320 క్వింటాలు గిట్టుబాటు ధర పోందలని ఆయన సుచించారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం వైస్ చైర్మన్ అరె గంగారెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్,విండో డైరెక్టర్‌లు గుమ్మల రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్,నాయకులు పెంట లింబద్రి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,నాయకులు నాంపల్లి వెంకటాద్రి గుజ్జె గంగాధర్, అన్నారపు రాజరెడ్డి, పట్నం నర్సయ్య, రాధరపు దేవదాస్, బుర్రి ముత్యం, దేశెట్టి రవి, తరి రామానుజం, పుప్పాల రాజేష్ రాజేష్ ,విండో సీఈవో నేమురీ మహేందర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట చెరువులో యువకుడి గల్లంతు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని చింతకుంట శ్మశానంలో బుధవారం తన నానమ్మ కర్మకాండకు వచ్చిన యువకుడు నీలి మల్లికార్జున్ అనే యువకుడు చెరువులో గల్లంతయ్యాడు. స్మశానం సమీపంలోని చెరువులో స్నానం కోసం వెళ్ళి యువకుడు గల్లంతు కాగా గజ ఈతగాళ్ల సాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు కూడా యువకుని ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలలో ప్రిస్కూల్ సంసిద్ధత కార్యకలాపాలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో గల అంగన్ వాడీలో ప్రి స్కూల్ సంసిద్ధత, పర్యావరణ పరిరక్షణ. పోషకాహర అలవాట్లు ఆరోగ్యకరమైన జీవనశైలి అను అంశాలపై పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహనా కల్పించినట్లు అంగన్ వాడి టీచర్ కాంతమ్మ తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో స్థానిక శ్రీఎం.ఎస్.వి. జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎండి రయాన్ ఖాన్ 991 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించినాడు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టీ.లావణ్య, 464 ఎస్.కీర్తి 464, సీఈసీ విభాగంలో ఎండి.ఫిరోజ్ 474, ఎం.ఆకాష్ 473 మార్కులతో ఉత్తమ ఫలితాలను పొందినారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అభినందిస్తూ, మంచి ఫలితాలతో జగిత్యాలను విద్యారంగంలో ముందుకు తీసుకెళుతున్న కళాశాల మేనేజ్మెంట్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ,ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జగిత్యాలలో ఉచిత బీఎండి క్యాంప్

**- డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రం గొల్లపల్లి రోడ్డులో గల ముంబాయి ఆసుపత్రిలో గురువారం ఉదయం 11 గంటలకు బీఎండి ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నామని ప్రముఖ డాక్టర్. విజయ్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎముకల బలంగా ఉంటేనేమనిషి ఆరోగ్యంగా ఉన్నట్లేనని డాక్టర్ అన్నారు.ఎముకలు విరిగేంత వరకు వేచి ఉండకుండా ఎముకల ఆరోగ్యం పరీక్షించడానికి బోన్ మినరల్ డేన్సిటి క్యాంప్ పేరిట ఉచిత పరీక్షలు చేస్తామని ఆయన తెలిపారు. గతంలో ఎముకలు విరగడం,40 సంవత్సరాల వయస్సు, దయాభెటీస్, థైరాయిడ్, కండరాల బలహీనత, వీపు నొప్పి,బలహీనమైన చేతి గ్రిప్ వంటి వారు ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవచ్చని విజయ్ కుమార్ రెడ్డి సూచించారు.

## మండల కేంద్రంలో ఘనంగా చల్మెడ జన్మ దిన వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో బుదవారం వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేకు కట్ చేసి చల్మెడకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గండ్ర కిరణ్ రావు, గడ్డం భూమరెడ్డి, ఒక మామిడి పెల్లి రవీ, మిర్యాల వేంకటేశ్వర రావు, బొడ్డు బాలు, మల్యాల రమేశ్, కల్లెడ శంకర్, పానుగంటి భూమ గంగారాం, దొప్పల జలంధర్, పొన్నం నరేందర్, జిల్లా రాజు, మేడిపల్లి రాజ రెడ్డి, కోట లక్ష్మి నర్సయ్య, ముస్కరి కిరణ్, ఎజిబి మహేందర్, ఓంకార్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో మెరిసిన ఆణిముత్యం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిన్న విడుదల అయినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాల్లో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ మహమ్మద్ అబ్దుల్ మునవీర్ కుమారుడు మహమ్మద్ ముసాయిబ్ 918/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. ప్రభుత్వ మైనారిటీ పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి నుంచి విద్యను అభ్యసించి నిన్న విడుదలైనటువంటి ఫలితాల్లో మహమ్మద్ ముసాయిబ్ ప్రతిభ కనబరిచాడు. చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాల హైదరాబాద్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో విద్యను అభ్యసించి ప్రైవేటు విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రధాని మోడీ, అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**- దేశాన్ని దోచి పెట్టుబడిదారులకు పెట్టడానికే పూర్తి సమయాన్ని వెచ్చిస్తున్న బిజెపి**

**- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**

జమ్ముకశ్మీర్‌లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవతలు తిరిగిన ప్రాంతంగా కొలిచే కశ్మీర్ ప్రాంతంలో ఉగ్రదాడి జరగడం, పాయింట్ బ్లాంక్ లో పర్యాటకులను కాల్చి చంపడం దురదృష్టకరమని అన్నారు. ముష్కరుల దాడిలో తెలంగాణ వాసి, ఐబీ అధికారి మనీష్ రంజన్ మృతి దిగ్భ్రాంతికరమని, అతనితోపాటు ఆ దాడిలో చనిపోయిన ప్రతి ఒక్కరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. భారతదేశంలో మోడీ, అమిత్ షా ఒక్కరే ఉగ్రవాదులను ఎదుర్కొనే సత్తా ఉందని చెప్పుకుం టూ రాజకీయ పబ్బం గడుపు కుంటూ వస్తున్నారని, ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం పలు అనుమానాలకు తావిస్తోం దని అన్నారు. ఉగ్రవాదుల దాడికి పూర్తి బాధ్యత మోడీ, అమిత్ షా దేనని, భారత ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం కూడా వారిపై ఉందని అన్నారు. టెర్రరిస్టులు దాడి చేసే అవకాశం ఉంది అంటూ ప్రభుత్వ ఏజెన్సీలు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వం ఎందుకు పెడచెవిన పెట్టిందని రాజ్ ఠాకూర్ ప్రశ్నించారు. దేశభద్రత విషయంలో బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా చిత్తశుద్ధి లేదని, కేవలం దేశాన్ని బ్రిటిష్ వారి మాదిరిగా దోచుకునేందుకు మాత్రమే వారి సమయాన్ని కేటాయిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పవాల్గాం ఉగ్ర దాడిని ఖండించడంతోపాటు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అత్యంత పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని రాజ్ ఠాకూర్ సూచించారు. భారతదేశంలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, సీనియర్ కార్మిక నాయకులు పాతపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ మోసాలు ఎండగట్టాలి...

**- బొగ్గు గనుల వేలంకు కేంద్రంతో కుట్ర - గ్రూప్1 పరీక్ష రద్దు చేయాలి**

**- చరిత్రలో నిలిచేలా రజతోత్సవ వేడుకలు - ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తెలంగాణలో ప్రజలను రైతులను కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో కోరు కంటి చందర్ అధ్యక్షతన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ విలేకరుల సమావేశం నిర్వహించారు. మొదట పెహల్గాం ఉగ్రదాడి మృతులకు అందరూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనుల వేలంను అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ కేంద్రంతో కొట్లాడి అడ్డుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో కేంద్రంతో కుమ్మక్కై బొగ్గు గనుల వేలంకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాక సింగరేణి లాభాల వాట లేకుండా నష్టం చేశారు. గ్రూప్1 పరీక్షల్లో అవినీతి జరిగిందని, వెంటనే ఆ పరీక్షను రద్దు చేయాలని యువత తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రైతుబంధును నీరుగార్చి రైతులకు భరోసా లేకుండా చేశారని, రైతులకు



వ్యవసాయం చేయాలంటే భయంగా ఉందని ఆరోపించారు. అకాల వర్షాలకు అనేకచోట్ల మొక్కలు వరి ధాన్యం తడిచాయని, వారు ఎలాంటి నష్టపరిహారం అందించడంలో విఫలమయ్యారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ రైతు బంధు రైతులకు నష్టపరిహారం ఏదని పెద్దపల్లి జిల్లా మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించారు. కెసిఆర్ ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపించిన వారు ఇప్పుడు కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ 50వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని గుర్తు చేశారు. కెసిఆర్ జీవో 55 తీసుకు వస్తే కాంగ్రెస్ వచ్చి జీవో 29తో అందరికీ నష్టం చేశారని గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులు చేస్తా అని చెప్పిన సీఎం, వారికి పెట్రోల్ పంపులు ఇస్తాడట దీంతో వారికి పావులో కూడా రాదని ఎద్దేవా చేశారు. వడ్డీలు లేని రుణాలు ఐదు లక్షల కేసీఆర్ ఇస్తే వీళ్లు 20 లక్షలు ఇస్తామని ఇప్పటికీ ఎవరికి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో జై తెలంగాణ లేదు, ఇప్పుడు జై సోనియా, జై రాహుల్ గాంధీ అని ఆరోపించారు. అప్పుడు తెలంగాణ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు లేబర్ కోడులను వ్యతిరేకించి ఇప్పుడు బిజెపి కాంగ్రెస్ ఒకటై వాటిని అమలు చేశారు. తెలంగాణలో ఎన్నిక ఏదైనా ఎగిరేది గులాబీ జెండా అని అన్నారు. రజతోత్సవ వేడుకలు చరిత్రలో నిలిచేలా కనివిని ఎరుగని రీతిలో సంవత్సరకాలం పాటు జరపాలని అన్నారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టీఎస్ మాజీ చైర్మన్ చిరుమిళ్ళ రాకేష్ కుమార్, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక్ హరి, మాజీ జెడ్పిటిసి గంట రాములు, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నారాయణదాసు మారుతి, పెంట రాజేష్,బండారి శ్రీనివాస్, ఉష నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఓదాల గ్రామంలో ఉచిత మెగా వైద్య సేవలు

**సూర్య మంథని రూరల్**

మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో పటేల్ ఐకేర్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో గుండె, ఈసీజీ, బి పి,మధుమేహ,బ్లడ్ షుగర్,బరువు పరీక్షలు శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో గ్రామంలో మెగా ఉచిత వైద్య సేవలు నిర్వహించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ ఎడ్ల పద్మ, బాపు మాట్లాడుతూ వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలు తీవ్రంగా ఉండడంతో ఈ సమయంలో గ్రామంలో ఉచిత వైద్య సేవలు అందించడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించిన సిబ్బందిని ఆయన అభినందించి వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుదుడుల రంజిత్ పటేల్, కొండ సురేశ్,వేముల మహేష్, బుద్ధార్తి సంపత్, దాసరి శ్రీను, డా.చరణ్, డా.పి.అనీష్ కార్డియాలజీ,మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్, మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.



## జర్నలిస్టు కుటుంబానికి బిజెపి నేత గుజ్జుల పరామర్శ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి ఆంధ్రజ్యోతి జర్నలిస్టు నాగులమల్యాల శివాచారి తండ్రి రాజేశం మరణించగా ఆయన కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తీరు దురదృష్టకరమని, పేదరికాన్ని అనుభవిస్తూ కూడా నిజాయతినే నమ్ముకున్న వ్యక్తిగా రాజేశం పేరు గడించారని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం రాజేశం కుటుంబానికి బాసటగా నిలవాలని కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, గర్రెపల్లి నారాయణస్వామి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## మంథని పట్టణంలో హెూటల్లు, కిరాణా షాపుల్లో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య మంథని**



మంథని పట్టణంలో కిరాణా షాపులు హెూటలలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పట్టణంలోని కిరాణా షాపులు, హెూటల్లు, బేకరీలలో వాడుతున్న ప్లాస్టిక్ మరియు కల్తీ ఆహార పదార్థాల వాడకాన్ని నిరోధించేందుకు తనిఖీ చేపట్టారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు అమ్ముతున్న దుకాణం యజమానులకు జరిమానాలు విధించి, ఎక్సపైరీ డేట్ అయిపోయిన ఆహార పదార్థలను సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు, హెల్త్ అసిస్టెంట్ సునీల్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన అనుముల పోచయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా అదే పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడైన అనుముల పోచయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు.మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస చారి ఆదేశాల మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు అను ముల పోచయ్య తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ వ్యక్తిగత కారణాలతో విధుల నుండి వైదొలగడం వలన మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పోచయ్య తెలిపారు.

## విద్యార్థులు వేసవిలో క్రమశిక్షణతో మెలగాలి

**- ఎస్ ఐ చంద్రకుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులు వేసవిలో క్రమశిక్షణతో మెలగాలని రామగిరి ఎస్.ఐ చంద్రకుమార్ అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం మల్కరామ్ కిషన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు విద్యార్థులు వేసవి సెలవులలో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కోరారు ముఖ్యంగా బావులలో చెరువులో ఈతకు వెళ్లవద్దని సెల్ ఫోన్లు ఎక్కువగా వాడవద్దని, ఎండవేడిలో తిరగవద్దని కోరారు. ఎవరైనా మాయమాటలు చెప్పి చాక్లెట్లు బిస్కెట్లు ఇస్తే తీసుకోవద్దని, అటువంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈద

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలోని ఊషన్నపల్లె గ్రామానికి చెందిన మంద తిరుపతి- శైలజ కూతురు శృతి వివాహానికి హాజరై నూతన వధూవరులను మాజీ ఐడిసి ఫార్మర్ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి ఆశీర్వదించారు.

# రమేష్ బాబుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

హైదరాబాద్‌లోని సిఐడి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబుపై సిఐడి కేస్ నేపథ్యంలో నేడు సిఐడి కార్యాలయనికి వెళ్ళిన ఆది శ్రీనివాస్. చెన్నమనేని రమేష్ బాబు భారతీయుడు కాకుండానే భారతీయుడని చట్టసభల్లో అడుగుపెట్టడం జరిగింది. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. సిఐడి విచారణలో భాగంగా అధికారులు ఈరోజు నా వాంగ్మూలాన్ని తీసుకోవడం జరిగింది. అతను తప్పు చేశాడని రుజువైన నేపథ్యంలో అతనిపై చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.



**- అతను చట్టంతో అడుకున్న వ్యక్తి**

ఎఫ్.ఐ.ఆర్ నమోదుకు ముందు అతను ఇండియాకు రావడం ఏ దేశ పాస్పోర్ట్ మీద భారతదేశానికి వచ్చారో ప్రజలకు చెప్పాలి. ఎవరు ఎన్ని చేసినా అంతిమంగా ధర్మమే విజయం సాధిస్తుంది. భారతదేశ పౌరుడైతేనే ఒక జడ్పిటిసిగా, ఎంపీటీసీగా, సర్పంచ్గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేయాలని మన దేశ చట్టం చెబుతుంది. భారతీ య పౌరుడు కాదని తీర్పు వచ్చిన నేపథ్యంలో అధికారులు విచారణ జరిపి 2009 నుండి ఎమ్మెల్యేగా ఉన్నా కాలాన్ని సరి చేయాలి. అతని పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి. 2009 నుండి నేను భారతీయడేనని చెప్పి నేడు తీర్పు వచ్చిన పిదప న్యాయస్థానం ముందు ఒప్పుకోవడం జరిగింది. ఈ తీర్పు పట్ల న్యాయస్థానాల పట్ల గౌరవం పెరిగింది. నా 14 సంవత్సరాల పోరా టంలో నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు.

# కటింగులు లేకుండా ధాన్యం కొనుగోల్లు..

## - సన్నాలకు రూ. 500 బోనస్ - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఎలాంటి కటింగులు లేకుండా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ గుర్రాంపల్లి గ్రామాల్లో సింగిల్ విండో మరియు ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కటింగ్‌లో లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య




లేకుండా చూస్తామని చెప్పారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ఈసారి కూడా సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గౌరవం పెరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు. సీడ్ వడ్లకు, పంటలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన కోరారు. కాబట్టి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ మాదటి నరసింహ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి,కదర్ల శ్రీనివాస్, ఆరే సంతోష్, కట్కూరి సుధాకర్ రెడ్డి, కలబోయిన మహేందర్, నూగిల్ల మల్లన్న, ఆర్కుటీ సంతోష్, కరెంగుల రమేష్, పెగడ రమేష్, పిన్నేటి సుధాకర్ రెడ్డి, మిడిదోడ్డి వెంకటేష్, గన్నమనేని తిరుపతి రావు, రాజ్ కుమార్, సతీష్, ఎలా బోతారం శంకర్, బాలసాని క్రాంతి లెనిన్, సుకూర్, కలవేన సంపత్, కనుకుంట్ల సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు ఇక సులువుగా పరిష్కారం

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య - కథలాపూర్**

భూ భారతి చట్టంతో ఇకపై భూ సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుదవారం భూరతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూ సమస్యలతో ఇన్నాళ్ళ రైతులు ఇబ్బందులు పడ్డారని ఈ భూ భారతి చట్టంతో సమస్యలు తొలగనున్నట్లు ఆయన తెలిపారు. ధరణితో సమస్యలు పరిష్కారం కాక పొగ రైతులకు సమస్యలు తెచ్చిపెట్టాయని అన్నారు. పెండింగ్ సాదా బైనామ దరఖాస్తులను పరిస్కరించనున్నట్లు, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా



యగాండ్ల రమేశ్ అనే రైతు మాట్లాడుతూ వంశ పారంపర్యంగా వచ్చిన భూములను నలుగురిలో ఒకరే పట్టా చేసుకున్నారని, మిగిలిన వారికి పట్టాలు లేవని అన్నారు. ధరణి పోర్టర్ ఇలా అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ భూ భారతి వల్ల ఆ భూమి నీ అందరికి సమానంగా పంచాలని కలెక్టర్ కు విన్నవించారు. అనంతరం పోషానిపేట లో ఇందిరమ్మ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్ డి వో జీవకర్ రెడ్డి, తహసీల్దార్ వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష,ఏవో యోగిత ,ఎంపిడిఓ శంకర్, ఐకెపి ఎపిఎం నరహరి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస, ఆర్ ఐ నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్ల అంజయ్య, అజీమ్, నాగరాజు, వెలిచాల సత్య నారాయణ, కల్లెద గంగాధర్, పులి హరి ప్రసాద్, వర్దినేని లింగా రావ్,యాగండ్ల రమేశ్, రెహన్, లావుడ్య రమేశ్, ఆకుల శంకర్, ఆకుల నారాయణ, న్యావనంది శేఖర్, రాధ కృష్ణ, ముదాం శేఖర్ రైతులు ఉన్నారు.

# చల్లూరు పాఠశాలకి సౌండ్ సిస్టం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 1995-1996 బ్యాచ్ గత 13 తేదీ ఆదివారం పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి పాఠశాలలో ఏదైనా కార్యక్రమం చేయాలనుకున్నప్పుడు సౌండ్ సిస్టం లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఈ బ్యాచ్ వారికి తెలియజేయగా తక్షణమే స్పందించిన 1995-1996 పూర్వ విద్యార్థులు రూ.25 వేల విలువ గల సౌండ్ సిస్టంను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మేము అడగగానే మాకు పాఠశాలకు సౌండ్ సిస్టం అందించిన పూర్వపు విద్యార్థులందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. పూర్వపు విద్యార్థి



అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, 1995-1996 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులు వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

## - ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భగభగలాడుతున్న భానుడి ప్రతాపాన్ని తట్టుకుని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వేసవిలో జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ సూచించారు. ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు బుధవారం పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందికి సన్ గ్లాసెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవికాలంలో మండుటెండలో రోడ్లపై ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు విధులు నిర్వహిస్తున్న పోలీసులు వడ దెబ్బ నుండి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# హుజురాబాద్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం


**సూర్య, హుజురాబాద్**



జమ్ము కాశ్మీర్‌లోని పహాల్గంలో పర్యాటకులపై దాడి చేసి చంపిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బుధవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో అశాంతి ఏర్పడేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యా టకులను దాడి చేసి చంపడం హేయమైన చర్య అని అన్నారు. పర్యాట కులపై దాడి చేసిన ఉగ్రవాదుల చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకులకు సంతాపంగా కొవ్వోత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రాజు, నాయకులు సుమన్, రావుల వేణు, వాసు, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల సమ్మయ్య ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**



గత మూడు రోజులుగా రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్‌లో జరిగిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలానికి చెందిన పిట్టల సమ్మయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సమ్మయ్య కరీంనగర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గత కొన్ని సంవత్సరాలుగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్మికుల హక్కుల కోసం,వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని రాష్ట్ర కమిటీ గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమ్మయ్యను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా నుండి మరో ఇద్దరికి రాష్ట్ర కమిటీలో చోటుదక్కిందని,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గందే కొమురయ్య, రేగుల కుమార్‌లు ఎన్నికయ్యారు. సమ్మయ్య ఎన్నికపట్ల కరీంనగర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పీ.శ్రీనివాస్,అనిశెట్టి చంద్రయ్య,కన్నం సదానందం, కార్యదర్శి ఖాన్ పాషా, జి.లక్ష్మణ్,బాదుల్లా నాయకులు ఎం.జగన్,రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వాణిజ్య పన్నుల శాఖలో ప్రమోషన్లు కల్పించాలి

## - ఎండి ముజాహిద్ హుస్సేన్

**సూర్య, హుజురాబాద్**




వాణిజ్య పన్నుల శాఖలో ఖాళీగా ఉన్న డిసిటిఓ, సిటీఓలకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... వాణిజ్య పన్నుల శాఖలో ఏర్పడిన ఖాళీలను పూరించాలని, పలువురికి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ టిసిటి ఎన్జీవోస్ డివిజన్ అధ్యక్షులు జి. బిక్షపతి, జనరల్ సెక్రెటరీ మహమ్మద్, సలావుద్దీన్, టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, ఎం. సునీత, వాణిజ్య పన్నుల శాఖ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ టీసీ టీఎన్జీవోస్ సంఘ నాయకులు కృష్ణవేణి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ అబ్దుల్, బారికే అనిల్ కుమార్, ఎం. రజిత, ఎం. సునీత, గంగా, మొహమ్మద్, ఇలియాస్, రాజేశ్వరరావు, కే. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వైఎస్ స్ఫూర్తితోనే రేవంత్ సర్కార్ ముందడుగు

**- మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి**

**సూర్య, మానకొండూర్**



వంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపల్కల గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేయాలన్న సంకల్పంతో పని చేయగా, ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగానే మహిళలను అన్నిరంగాల్లో ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోందన్నారు. ఆ క్రమంలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవింద్ రెడ్డి, డైరెక్టర్లు వాల అంజిత్ రావు, మాడ తిరుపతిరెడ్డి, సుధగోని తిరుపతిగౌడ్, ముల్కల సుధారాణి, పంజాల శ్రీనివాస్, మీస సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల పల్లి సంపత్ గౌడ్, మాశం రామకృష్ణ, దూలం దేవేంద్ర,నాగిశెట్టి రాజయ్య,వీరస్వామి, పంజాల సంపత్, రావుల పెద్ద రవి, చిన్న రవి, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ రాములు, అనిత, లంబు సరిత తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలోని ఇద్దరిని అరెస్టు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమిషనరేట్ కొత్తపల్లి పోలీసులు, కన్నపు దొంగతనాలకు పాల్పడుతున్న మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన, అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.గత సంవత్సరం జూలై నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి 2,25,000 విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించబడ్డాయి. అదేవిధంగా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ రోడ్డు, పివిఆర్ గార్డెన్స్ సమీపంలో కే రాజేంద్రప్రసాద్ ఇంటి తాళాలు పగలగొట్టి మద్యం సీసాలతో పాటు హీరో హోండా మోటార్ సైకిల్ ను అపహరించారు.ఈ ఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే కరీంనగర్ రూరల్ మరియు కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ పర్యవేక్షణలో, కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ (ట్రైనింగ్ ఐపీఎస్) వసుంధర మార్గదర్శకత్వంలో విచారణ ముమ్మరంగా సాగింది.ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ మాట్లాడుతూ, దర్యాప్తులో నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లాకు చెందిన ప్రదీప్ (29), విక్రమ్, హత్రు సింగ్ (41), జితేన్‌గా గుర్తించబడ్డారని తెలిపారు. వీరిపై కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రధాన నిందితుడైన ప్రదీప్‌ను గత మార్చి నెలలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఆయన వెల్లడించారు. ఈ కేసులో మరో నిందితుడైన హత్రుసింగ్ (41)మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా సరవాలిలో ఉన్నాడని సమాచారం రావడంతో, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి మంగళవారం నాడు అతడిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తీసుకువచ్చారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. కాగా, మరో ఇద్దరు నిందితులు విక్రమ్, మరొక ప్రదీప్ ఇంకా పరారీలో ఉన్నారని, వారిని పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, అతని సిబ్బంది అయిన శ్రీనాథ్, అబ్దుల్ ఖదీర్, షరీఫ్, సాంబ రెడ్డి, దేవేందర్‌లను రూరల్ ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడి మృతులకు నివాళులు అర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతి ఒక్కరు చేయూతనిందించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలో భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో పహల్గామ్ మృతులకు సంతాప సూచకంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికి చర్య అని, అమాయకులను బలి చేయడం దుశ్చర్య అని, చాలా విచారకరమని చెప్పారు.అభివృద్ధి చెందుతున్నటువంటి భారతదేశంలో ఈ విధమైన సంఘటనలు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఇటువంటి చర్యలను తిప్పి కొట్టాలని మరియు సైనికులకు బాసటగా నిలిచి దేశ రక్షణకు అన్ని వేళలో సిద్ధంగా ఉండాలని చెప్పారు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతీయస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి జాతీయ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వారు మరిన్ని కఠినతరమైన చర్యలను రూపొందించాలనీ, భారతదేశానికి రక్షణ కవచంగా అన్నివేళలో సేవలందించడానికి మేము సైతం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధుల కుటుంబాలకు కుటుంబాలకు మేము అండగా ఉంటా మని తెలుపుతూ మృతులకు సంతాప సూచకం గా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అదేవిధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉద్దేశంతో కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పురుమల్ల

**సూర్య, కరీంనగర్ టౌన్**



బొమ్మకల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, వైస్ చైర్మన్ భీరం అంజనేయులు, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గన్ను రాజిరెడ్డి, కపిల్ మాధవన్, శ్రీధర్ రెడ్డి, జనార్ధన్, CEO రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన కల్లెం రమేష్ మంగళవారం వడదెబ్బతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వృత్తి రీత్యా గ్రామాలలో తిరుగుతూ పంచాంగం చెబుతూ జీవనం సాగిస్తున్నాడు. కాగా మంగళవారం జగిత్యాల రాయికల్ ప్రాంతాలకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకొని వేకువ జామున లేవకపోయేసరికి కుటుంబ సభ్యులు చూసి చుట్టుపక్కల వారికి తెలిపారు. దీంతో వైద్యులు చూసి వడదెబ్బతో మృతి చెందినట్లు తెలిపారు.

## వర్క్ సైట్ స్కూల్ సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం ఇటుక బట్టీల కార్మికుల పిల్లల వర్క్ సైట్ స్కూలును జిల్లా కలెక్టర్ పమేల్ల సత్పతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం యూనిఫార్మ్ ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు. మే నెలలో కూడా ఈ పాఠశాల నడపాలని ఆదేశించారు.కార్యక్రమంలో చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్,మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం, శ్రీనివాస్, సిఆర్‌పి రమేష్ పాల్గొన్నారు.

## భోగ శ్రీజను అభినందించి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, రామడుగు**



రామడుగు మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ CEC విభాగంలో మోతె గ్రామానికి చెందిన భోగ వసంత వీరేశం దంపతుల కూతురు భోగ శ్రీజ రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించిన నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి రూపా దేవి ఫౌండేషన్ ద్వారా 25 వేల రూపాయల చెక్కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూభవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకుని కన్న తల్లిదండ్రులతో పాటు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రామడుగు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు బండారి భువన్,తడగొండ హనుమంతు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు మోటార్ వైర్ చోరీ జరిగిందంటూ పోలిస్ స్టేషన్‌లో పిర్యాదు

**సూర్య, గంగాధర**



రైతుల బోరు బావులకి ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్లుకి సంబంధించిన మోటార్ల వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారంటు పిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. వివరాల ప్రకారంగా గంగాధర మండలం తాడిజెర్రి గ్రామ రైతుల బోరుబావుల వద్ద గల కరెంట్ మోటార్ వైర్లు 300 మీటర్ల ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని కట్ చేసి దొంగలించడం జరిగిందని వాటి విలువ సుమారు 45,000 రూపాయలు ఉంటుందని రైతులు పాశం రవీందర్, ఐదు మంది రైతులు సాయంత్రం పోలీసుస్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చారిత్రాత్మక క్షేత్ర సందర్శన

**- గాంధీ సెంటినరీ మ్యూజియం**

**సూర్య, కరీంనగర్ టౌన్**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ విద్యార్థినిలు,రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్.రమాదేవి ,అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అప్సరి ఉస్మాని, చరిత్ర విభాగాధిపతి నాజియా రెహమాన్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో గల గాంధీ సెంటినరీ మ్యూజియం, నగరపాలక సంస్థను సందర్శించడం జరిగింది. ఈ మ్యూజియంలో ఉన్న శతాబ్దాల నాటి పురాతన శాసనాలు, చాలుక్యుల, కాకతీయుల,బుద్ధుల కాలంలో ఉపయోగించిన వస్తువులు, రాతి పనిముట్లు,నాణాలు, టెర్ర కోట బొమ్మలు, ఆయుధాలు పూసలతో తయారుచేసిన ఆభరణాలు జైన బౌద్ధ మతాలకు చెందిన విగ్రహాలను విద్యార్థులు అధ్యాపకుల పర్యవేక్షణలో ప్రత్యక్షంగా వీక్షించి పరిశీలించి వాటి గత వైభవమును చరిత్రలో వాటి ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఆ తర్వాత నగరపాలక సంస్థను సందర్శించి ఆ సంస్థ నిర్మాణం అధికారాలు,విధులు, పనితీరుని గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి సందర్శనల ద్వారా విద్యార్థుల్లో విషయ అవగాహన పెరుగుతుందని అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.రాధ,టి. పుష్పలత,జబీన్ సుల్తాన, అర్షియా సుల్తానా, జె.పరమేశ్వర్ విద్యార్థినులు పాల్గొన్నారు.



## స్వంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**

స్వంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టబడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకై సొంత స్థలం కలిగి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించుట కొరకై జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నలుగురిని గెజిటెడ్ స్పెషల్ ఆఫీసర్ లను మండలాల వారిగా కమిటీలు ఏర్పాట్లు చేసి పకడ్బందీ గా అవకతవకలు తావు లేకుండా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్న వారికి పకడ్బందీగా వెరిఫికేషన్ చేయాలని అధికారులను సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వచ్చిన అధికారులను ఉద్దేశించి రాష్ట్ర అధికారాలకు ఆదేశాల సూచనలు పాటిస్తూ ఆయా గ్రామంలోని ఇందిరమ్మ కమిటీల ద్వారా దరఖాస్తుల జాబితా లను పరిశీలిస్తూ ఇల్లు లేని నిరుపేదలకు గుర్తించి వలసిందిగా అధికారులను ఆదేశించారు సొంత ఆర్ సి సి ఇండ్లు కలిగి ఉండరాదు. 2.5 ఎకరాల పైన వ్యవసాయ భూమి కలిగి ఉండరాదు. సొంత కారు ఉండరాదు. కుటుంబ సభ్యుల కు ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండరాదు. వలస వెళ్లిన వారై ఉండరాదు. ఆదాయపు పన్ను చెల్లించిన వారై ఉండరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో అతను కలెక్టర్ బి ఎస్ లత, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక

### - పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం

### - ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు

### - భూ భారతి చట్టంపై అవగాహన, సందేహాల నివృత్తి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య మంథని**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొని, భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి



చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా, భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పి.ఓ.టి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు,వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని ఆయన అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం ,తనకా, బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి,పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

### - మానకొండూర్ ఎమ్మెల్యే: డా.సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**

ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లిలోని గురుకుల పాఠశాలను సందర్శించి జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి%ఖ% ఎస్.అనురాగ్ తోపాటు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయిన మరో 12 మంది విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాలు కప్పి సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లో రాణిస్తున్నారనడానికి ఇక్కడి విద్యార్థులు జేఈఈ పరీక్షల్లో సాధించిన ఉత్తమ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ర్యాంకు సాధించిన అనురాగ్ తోపాటు జేఈఈ లో క్వాలీఫై అయిన మరో 12 మంది విద్యార్థులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు తోడ్పడిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులను చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని అధిగమించడానికి సాధన చేయాలని ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి పేర్కొన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే విజయం మన సొంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, దూలం దేవేంద్ర, నాగిశెట్టి రాజయ్య,బండి మల్లేశం, గుడాల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, జీడి శ్యామ్,బుర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యకు పొరపాట్ల సవరణకు అవకాశం

### - అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, చొప్పదండి**

రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై బుధవారం చొప్పదండిలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.




భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో రైతులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతులు తమ భూమిని తాము అవసరానికి అమ్ముకునే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇలఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు బుధవారంమల్యాల మండలం తక్కల్ల పల్లి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ముత్యాల



నరసింహారెడ్డి, గడిగొప్పుల రమేష్ ,కంచర్ల లక్ష్మణ చారి ముప్పరపు సాగర్ మ్యాక లక్ష్మణ్, తాళ్ల హరినాథ్ మరాటి లక్ష్మీనారాయణతూకుంట్ల నరసింహారెడ్డి ,గుర్రం వెంకన్న, రవీందర్ రెడ్డి, కరుణాకర్ ,బివి రమణ, తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి అభ్యంతరకరం

## - కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

హుందాగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మామూలు వ్యక్తి లాగా ప్రవర్తిస్తున్న ఆయన వ్యవహార శైలి అభ్యంతరకరమని హుజురాబాద్ నియోజకవర్గం వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... ప్రజల సమస్యల కోసం పాటు పడాల్సిన స్థాయిలో ఉన్న కౌశిక్ రెడ్డి ఒక వ్యాపారిపై దౌర్జన్యంగా ప్రవర్తించడం, వేధించడం సమంజసమేనా...? అని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన గ్రానైట్ వ్యాపారి మనోజ్ రెడ్డి కుటుంబాన్ని డబ్బుల కోసం వేధించాడని ఆయన సతీమణి హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని అన్నారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే తనను డబ్బులు అడిగాడని, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా అదే రకమైన డిమాండ్ చేశాడని ఆ



వ్యాపారి పేర్కొన్నారని, ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి డబ్బుల కోసం వ్యాపారులను వేధించడం పట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దుర్మార్గాలు హెచ్చు మీరుతున్నాయని, ఎల్కతుర్తి సభ కోసం ఈ డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా భావించుకోవాల్సి వస్తుందని అన్నారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కౌశిక్ రెడ్డి ఏమైనా బినామీ అని ఆయన అన్నారు. రాముని లాంటి కేటీఆర్ పక్కన రావణుడు లాంటి కౌశిక్ రెడ్డిని ఎందుకు ఉంచుకుంటున్నారో కేటీఆర్ స్పష్టం చేయాలని ఆయన అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తాను వార్తల్లో ఉండాలని చూసే కౌశిక్ రెడ్డి వల్ల రాష్ట్రంలో హుజురాబాద్ నియోజకవర్గం పేరు పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న కౌశిక్ రెడ్డి రాజీనామా చేస్తే తిరిగి ఉప ఎన్నిక వస్తే కౌశిక్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరు మార్చుకొని ప్రజలకు అవసరమయ్యే పనులు చేస్తూ ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి నియోజకవర్గం ను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, నాయకులు గూడూరు స్వామి రెడ్డి, మాజీ చైర్మన్ వద్దూరి విజయ్ కుమార్, హనుమాన్ గుడి చైర్మన్ కొలిపాక శంకర్, మహిళా నాయకురాలు వేముల పుష్పలత, నేరెళ్ల మహేందర్ గౌడ్, సొల్లు బాబు, తోట రాజేంద్ర ప్రసాద్, రామ్ శంకర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎర్ర రవీందర్, నరెడ్ల వినోద్ రెడ్డి, మిడిదొడ్డి రాజు, తౌసిఫ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా న్యూ కాకతీయలో గ్రాడ్యుయేషన్ డే

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ హైస్కూల్ లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ పిల్లలకు ఉత్తీర్ణులైన సర్టిఫికెట్లను ఒక ఉత్సవం లాగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పిల్లలు ఒక ప్రత్యేకమైన డ్రెస్ లో వచ్చి పాస్ సర్టిఫికెట్ తీసుకోవడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దుల రాజ్ కుమార్, డైరెక్టర్ వెంగల్ రావు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలి

**సూర్య, హుజురాబాద్**



పిల్లలకు సమగ్ర విద్యాభివృద్ధి అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడ పిఎస్ లో పిటిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో పిల్లలను ఎండలో ఆడుకోకుండా తల్లిదండ్రులు గమనించాలని, వివిధ రకాలైన ఇంటి ఆవరణలో ఆడుకునే ఆటలను ఆడుకునే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు వాట్సప్ గ్రూపుల ద్వారా హోంవర్క్ లాంటివి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పంజాల జ్యోతి రాణి, ముషం సత్యారాజం, బాణాల రవీందర్ రెడ్డి, సిఆర్పీ రంగు దామోదరా చారి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.

**సూర్య, సారంగపూర్**

సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన నర్ర మానస అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల స్థాయిలో 955 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోండ్ర రామచంద్ర రెడ్డి బుధవారం శాలువా కప్పి సన్మానిం0చారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ చదువుతుండగా మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలువడగా మండల స్థాయిలో మొదటి స్థా నం సాధించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రం చెందిన ఏలేటి మాధవి రాజేశ్వర్ రెడ్డిలకు వైశ్రిత ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరం లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం మహిపాల్,ఉప్పు మహేష్,ఆనంద రెడ్డి, ముతునూరి సతీష్,చిరంజీవి ఉన్నారు.

## ప్రగతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.ముఖ్యంగా యూకేజీ విద్యార్థులు వారి మాటలతో అందరి మనసులను గెలిచాయి.ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభకు మెరుగైన వేదికను అందించేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడారంగాలలో విద్యార్థులు పాల్గొనడం ఎంతో ముఖ్యమని మేము నమ్ముతాం అని అన్నారు.ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ శేఖర్,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలబాలికల ప్రతిభను ప్రశంసించారు .చివరగా పాఠశాల తరపున ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేసారు.




## పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన అవసరమే

### - ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



బాల్యం నుండే బడీడు పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం అవసరమే నని కోరుట్ల గడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో పోషణ జాతరలో భాగంగా పిల్లలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులు ఆర్. హన్సిక, దేశవేణి ధరణికి ప్రధానం చేశారు. పోషణ జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు చింత అరుణ, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, వకుళభరణం ప్రేమలత, కే. ప్రసన్నలక్ష్మి, రేంజర్ల రాజమణి, పోతుగంటి పద్మ పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లు చెల్లించాలి

### - పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8000 వేలకోట్ల బిల్లులు వెంటనే చెల్లించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యల్ల అమర్నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాపల్లి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రకళ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు దాదాపు 9,000 మంది ఉన్నారని వారి గ్రాటివిటీ కమిటేషన్ జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లులు దాదాపు 8 వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు చంద్రకళ 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తయారు చేశారని అంతే కాకుండా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా చేశారని అన్నారు. అనంతరం చంద్రకళని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయులు నరేంద్ర, మండల విద్యాధికారి జమున, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు శ్రీనివాస ,ప్రశాంతి ఉపాధ్యాయులు విద్యార్థు లు పాల్గొన్నారు.

## 29న హైదరాబాదులో పెన్షనర్స్ ధర్నా

**సూర్య, హుజురాబాద్**



ఈ నెల 29న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద పెన్షనర్స్ సమస్యల సాధన కొరకు ధర్నా నిర్వహిస్తున్నట్లు టాప్రా జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ కు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని అన్నారు. ఉద్యోగులకు పెన్షనర్స్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేస్తూ నూతన పిఆర్సీ ని జూలై 2023 నుండి తక్షణమే అమలు చేసి ఎరియర్స్ పూర్తి మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాలని అన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహిస్తూ పెన్షనర్లకు వైద్యాన్ని అందించడంతో పాటు ఈహెచ్ఎస్ క్రింద హెల్త్ కార్డులపై గరిష్ట పరిమితి లేని నగదు రహిత వైద్య చికిత్సలు అన్ని కార్పొరేట్, ప్రైవేటు వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్ లందరికి ఆసరా పెన్షన్లు, పౌరసరఫరా కార్డులు ఇవ్వడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ 20 లక్షలు చెల్లించాలని కోరారు. పెన్షనర్ల ధర్నా జయప్రదం చేయడానికి భారీ సంఖ్యలో పెన్షన్లు రావాలని ఆయన కోరారు.

## అమర వీరులకు కొవ్వొత్తులతో నివాళి

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్లో హిందూ బంధువుల ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని అనంత్ నాగ్ జిల్లా పహల్గా%శీ% ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది చనిపోవడం వలన, అమరవీరులకు శాంతి కలగాలని హిందూ బంధువులు బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. భాష, కులం, ప్రాంతం ,అడగకుండా కేవలం హిందువులని తెలుసుకొని కాల్పులు జరిపి చంపడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా హిందూ బంధువులు అన్నారు. ఈ కార్యక్ర మంలో హిందూ బంధువులు నాంపల్లి రాజేశం, మచ్చ రాజు, ఎర్రోజు శ్రీధర్ , చెన్న దేవేందర్, ఏనుగు ఆదిరెడ్డి, గజ్జల కర్ణాచారి, జోగినిపల్లి వెంకటేశ్వర్లు, మార్గం చిరంజీవి, ఎల్లం పరమేశ్వర్, మంచాల భూమేష్, బోగ శ్రీనివాస్, మంచాల అశోక్ ,మచ్చ బలరాం, తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకంతో మానసిక వికాసం.

## - సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పుస్తకం మానసిక వికాస సాధనమని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించడం,సాహిత్యం పట్ల అవగాహన కల్పించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.రచనలపై సంబంధించిన రచయితకు పరిమిత సమయం వరకు ఉండే



హక్కే కాపీ రైట్ అని వివరించారు. మారుతున్న పరిస్థితుల వలన మొబైల్ ఫోన్స్ ,టీ.వీ.లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎక్కువగా సమయం గడపడం వలన పుస్తక పఠనం పట్ల ఆసక్తి తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు వెల్లుల ప్రకాశ్ రావు, శ్రావణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్,ఎం.డి.యాకూబ్,దేవేందర్ రావు,నారాయణ,సామ సత్యం రావు, జవ్వాజి సత్యప్రకాష్,కస్తూరి శ్రీమంజరి ,గంగం జలజ,సింగం పద్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వర్సెస్ రామగుండం

### - బి ఆర్ ఎస్ ఇరువర్గాల మధ్య తోపులాట

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఒకే పార్టీకి చెందిన ఇరు వర్గాల మధ్య తోపులాట....ఒ వర్గం నాయకుని పై మరొక వర్గం నాయకుడు చేయి చేసుకుంటూ... ఇదంతా పెద్దపల్లి బి ఆర్ ఎస్ కార్యాలయం లో బుధవారం చోటు చేసుకుంది. టిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశం జరిగింది . అనంతరం ఎమ్మెల్సీ కవితతో నాయకులు ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు . పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గానికి చెందిన నాయకులు ఎమ్మెల్సీ కవిత రామగుండం ప్రయాణం తర్వాత ఇరువర్గాల మధ్య గలాట మొదలైంది. రామగుండం మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు కాగా, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే వర్గీయులు స్థానికతపై ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీనిపై ఇరువురు మాజీ ఎమ్మెల్యేల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నట్లు అనుమానాలకు తావిస్తోంది.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ఉగ్రమూకల దిష్టిబొమ్మ దహనం

**సూర్య కరీంనగర్**

జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీ యమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్య క్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్,జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సాయి,సంపత్,అనిల్,అజయ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,నాగసముద్ర ప్రవీణ్,శశికుమార్,జిల్లా కార్యదర్శులు విజయ్,కుమార్,ఈసంపల్లి మహేశ్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సమరసింహా రెడ్డి,శివారెడ్డి,సంపత్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, వంశీకృష్ణ, సతీష్, వినయ్, కరుణాకర్, ప్రవీణ్,రాజ్,అజయ్, చందు,వినయ్, వెంకటేష్ లు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య కరీంనగర్**



కశ్మీర్ పహల్గాం లో నిన్న జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఫహద్ ఆధ్వర్యంలో నగరం లోని తెలంగాణ చౌక్ లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ నీ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఫహద్ మాట్లాడుతూ కశ్మీర్ లో అమాయకులైన టూరిస్ట్ లపై ఉగ్రవాదులు పిరికిపందల్లగ దాడులు చేయడం చాలా బాధాకరమైన సంఘటన అని అన్నారు. దేశ రక్షణ లో %ఎఎజు% ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు. దేనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గాయపడిన క్షతగాత్రులను కేంద్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. మృతి చెందిన వారికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రతినిధులు గుర్రం వాసు, తాళ్లపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, అజీమ్, జక్కుల అఖిలేష్, ఎల్లపల్లి సిద్ధార్థ్, తొర్రి అరవింద్, ముక్కెర సతీష్, షానవాజ్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎన్.సి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరం లోని ఏఎన్సీ పాఠశాలలో శ్రేష్ఠత ఉత్సవం పేరుతో వార్షిక దినోత్సవం నిర్వహించారు. దీనికి ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్రా మధుసూదన్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకని ప్రారంభించారు. తదుపరి చిన్నారులు వివిధ కళల నృత్యాలని ప్రదర్శించి చూపరులని ఆకట్టుకున్నారు.ఈ వేడుకలో తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. తదుపరి పాఠశాల యాజమాన్యం మాట్లాడుతు ధక్కువ సమయంలో చిన్నారులు నృత్యాలని నేర్చుకొని పాటలతో నాటికలతో ఎక్సలెన్స్ వేడుకని విజయవంతం చేసారని కార్యక్రమానికి వచ్చిన మధుసూదనరెడ్డికి తల్లితండ్రులకి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఉగ్రవాదుల దాడులో మృతి చెందిన వారికి కొవ్వొత్తుల నివాళి

**సూర్య,రాయికల్**



పాహెల్గాం ఉగ్రవాదుల దాడిలో అమరులైన యాత్రికుల మృతికి సంతాపం తెలుపుతూ రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామంలో యువకులు కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ఈ ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం మృతి చెందిన యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసరి రవి,ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ రావ్,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ యువత నాయకులు యిద్దం సుదీర్ రెడ్డి, భూమారెడ్డి, రాజేష్,నాగరాజు,గంగారెడ్డి,విష్ణు,రవీందర్ రెడ్డి,బీమారెడ్డి,స్వామి రెడ్డి, రాజేందర్,నర్సారెడ్డి, రత్నాకర్,వంశీ,లింగం, నరసయ్య,స్వామి, బోయాలు, మహేందర్,బీమయ్య,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి నియామకం

**సూర్య - కథలాపూర్**



మండల జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బుధవారం మ్యాదరవేణి రామాంజనేయులు ను నియమించినట్లు మండల అధ్యక్షుడు జిల్లా రాజు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామాంజనేయులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన బిసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు టీవీ బహుకరించిన ఉపాధ్యాయుడు

**సూర్య,రాయికల్**



మండలం లోని వీరాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డి వారి తండ్రి శ్రీ శే కన్నవేని గంగారెడ్డి జ్ఞాపకార్థం రూ. 20వేలు విలువ గల టివి నీ పాఠశాలకు బహుకరించారు. అలాగే పాఠశాల ముందస్తు బడిబాట కరపత్రంను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడీడు పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. వీరాపూర్ గ్రామం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో 437/440 సాధించిన చెదలి హాసిని ని గ్రామస్తులు సన్మానించారు. 2024-25 విద్యా సంవత్సర ప్రగతి పత్రాలు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనే యులు, గ్రామ కార్యదర్శి స్వర్ణ,తాజా మాజీ ఉపసర్పంచ్ మహబూబ్,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు లావణ్య,గ్రామస్తులు సోమ వెంకటేష్ , మహిపాల్ ,ఇబ్రహీం,రాజేష్,షరీఫుద్దీన్,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు.

**సూర్య సారంగాపూర్**



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన ఏలేటి వైష్ణవి ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రెండవ ర్యాంకు సాధించగా జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత బుధవారం శాలువా కప్పి అభినందించారు. సారంగాపూర్ మండలం ఏలేటి మాధవి రాజేశ్వర్ రెడ్డిల కూతురు వైష్ణవి రాష్ట్రస్థాయిలో ర్యాంకు రావడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యా వల్లే జీవితం ఉన్నత స్థాయిలో ఉంటుందని ఇలాగే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వై ష్ణవి కు సూచించారు. ఆమె వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, నాయకులు చుక్క అంజి యశ్వంత్ ,ఏలేటి మల్లారెడ్డి, కుదుర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఉగ్ర దాడి మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

### - అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ స్థూపం వరకు కొవ్వొతులతో ర్యాలీ

**సూర్య గంభీరావుపేట**



జమ్మూ కశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్ర వాదుల దాడిలో దాదాపు 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన మృతులకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ స్థూపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను శిక్షించాలని కోరుతూ యువకుల భారీ ర్యాలీ.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో పహెల్గాం దాడిలో అమరులైన యాత్రికులకు అఖిలపక్షం నాయకులు,యూత్ సభ్యులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు భారత మాతకు జై అంటు,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్,బి ఆర్ఎస్,వివిధ యువజన,హిందూ సంఘాల సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయండి

## - గుర్తింపు ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతాం

## - ఇతర కార్మిక సంఘాల దుష్ప్రచారాలను నమ్మకండి - వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మే 20 న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను సింగరేణి కాలరీస్ లో జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అనుబంధం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలను వేగవంతం చేస్తోందని ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుంచే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రలు చేస్తుందని, ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్మికులు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని చెప్పుకొచ్చారు. కొత్త బొగ్గు గనుల కోసం, సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన, యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం జరిగే ఈ సమ్మెలో సింగరేణి కార్మికులు ,




కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం తో స్ట్రక్చర్డ్ కమిటీ సమావేశాల్లో మాట్లాడి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం న్యాయ బద్ధం గా సమస్యల పరిష్కారానికి ఆలస్యమైన కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను మేమే సాధించామని, ప్రభుత్వం తో మాట్లాడినామని దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని కార్మికులు నమ్మొద్దని, ఎవరు ప్రభుత్వం తో మాట్లడడం లేదని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం యాజమాన్యం తో మాట్లాడ్డం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్మికుల సోంత ఇంటి పథకం అమలు కోసం యాజమాన్యం కమిటీ వేసి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని, అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను మినహాయింపు కోసం కమిటీ వేసిందని, ఆ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని చెప్పారు. కార్మికుల కు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లో కార్పొరేట్ హాస్పిటల్ ను యాజమాన్యం ఏర్పాటు చేయాలని అడగడం జరిగిందని, ఇట్టి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. కార్మికుల పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు సిబిఎస్ఇ సిలబస్ ను ప్రవేశ పెట్టాలని ఏఐటియుసి డిమాండ్ చేయగా, యాజమాన్యం అంగీకరించి, ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చిందని, అందులో భాగంగా యైటింక్లయిన్ కాలనీ లో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి లో ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిందని, కనుక ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కార్మికులను కోరారు. ఇవే కాకుండా కార్మికుల అనేక సమస్యల్ని పరిష్కరించడానికి ఏఐటియుసి ఒక పద్దతి ప్రకారం గా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కమిటీ నాయకులు మడ్డి ఎల్లయ్య, కె.స్వామి, ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి అరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, గోసిక మోహన్, కె.కనక రాజు, ఎం.ఎ.గౌస్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారుల పై వడ్ల కుప్పలు పోస్తే కఠిన చర్యలు తప్పవు

## - సి ఐ వెంకటేశ్వర్లు

**సూర్య చందుర్తి.**

చందుర్తి నుండి మోత్కరావుపేట్ గ్రామానికి వేళ్ళు ప్రధాన దారి పై రైతులు, వడ్ల కుప్పలు తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఆరబోస్తున్నారని, ఇలా చేయడం వల్ల గతంలో ఇద్దరు మరణించగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని, దానికి బాధ్యులైన పైన కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వర్లు తెలిపారు. పొలంలో వరి కోసిన తర్వాత మిగిలిన గడ్డిని కాల్చడం వలన, పక్కనే గల పశువుల కొట్టాలు గాని గడ్డివాములు గాని తగలబడే అవకాశం ఉందని, దానివల్ల తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంటుందని, ఎండాకాలంలో వడగాలులా ద్వారా మంటలు తొందరగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, కాబట్టి రైతులు ఆ విధంగా చేయకూడదని పేర్కొన్నారు. చందుర్తి మండల రైతులు ప్రధాన రహదారులపై వడ్ల కుప్పలు పోసి ప్రమాదానికి కారకులు కాకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థలాల్లో వడ్లను ఆరబోసుకోవాలని సూచించారు. లేనియెడల ఏదైనా ప్రమాదం జరిగినచో కేసులు నమోదు చేయబడునని తెలిపారు.

### ఘనంగా చెల్మడ లక్ష్మీ నరసింహారావు జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో పేద ప్రజల ఆరోగ్య ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల ఎల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల పెన్నిధి పేద ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న లక్ష్మీనరసింహారావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి నియోజకవర్గానికి మరెన్నో సేవలు వారు అందించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు భైరగోని రమేష్, దప్పుల అశోక్, మరాటి మల్లిక్, దుమ్ము అంజయ్య, ఇస్మాయిల్ పాషా, మార్త గంగాధర్, నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బహుజన సమాజ్ పార్టీలో చేరిన ఏట సంపత్

**సూర్య మంథని**



ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన ఏట సంపత్ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పులిపాక బొంద్యాలు ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందడంతోనే బహుజన సమాజ్ పార్టీలో చేరుతున్నట్లు ఏట సంపత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంపత్ కు బీఎస్పీ కండువా కప్పి పార్టీలోకి వారు ఆహ్వానించారు. పూలే, అంబేద్కర్, కాన్సిరాం గార్ల ఆశయాలను నా వంతుగా నేటి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లి బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతనీకి కృషి చేస్తానని సంపత్ తెలిపారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యరాయికల్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యం కు మద్దతు ధర అందించాలనే ఉద్దేశ్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజలింగం, తహసిల్దార్ ఖయ్యుమ్, నాయకులు ముఖీద్, తిరుపతి గౌడ్, మోర వెంకటేష్, రత్నాకర్ రావు, రామన్న, గాజర్ల రవి, జీవన్ రెడ్డి, గంగారాం, భీమరాజం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### వరకట్న వేధింపులకు యువతి బలి

**సూర్య కొడిమ్యాల్**



మండల కేంద్రానికి చెందిన దుబ్బాక జమున అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత ఏడాది క్రితం కోడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రాహుల్ కు వివాహం జరిగింది. పెండ్లి సమయంలో లాంఛనాల ప్రకారం సామాగ్రితో పాటు లక్షల్లో వరకట్నం కూడా ముట్ట చెప్పారు. అయినా అదనపు వరకట్నం పేరుతో తరచుగా జమునను పలు సార్లు వేధించారు. బుధవారం జమున తన అత్తగారింట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం తరలించారు. మృతురాలు తల్లి కొమ్ము పోశవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్టు కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపారు.

# జెడ్పీహెచ్.ఎస్ బాలికల పాఠశాలలో సాంకేతిక శిక్షణ శిబిరం

**సూర్య మంథని**



తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థాపించబడిన దేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రం టి. వర్క్స్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిం చేందుకు కృషి చేస్తున్న బెటర్ వైట్స్ సంయుక్తంగా మంథని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో సాంకేతిక శిక్షణ శిబిరాన్ని నిర్వహించాయి.?ఈ శిబిరంలో సుమారు 70 నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు నిర్మాణ రంగంలో ఉపయోగించే క్రేన్, జెసిబి వంటి యంత్రాలు, అలాగే వ్యవసాయ రంగంలో ఉపయోగించే హార్వెస్టర్, డ్రిల్లర్, కల్టివేటర్ వంటి యంత్రాల నిర్మాణ విధానాలు , పనితీరును ప్రాక్టికల్‌గా తెలుసుకున్నా రు.?ఈ శిబిరంలో టి వర్క్స్ నుండి రాకేష్ మరియు ఉదయ్, బెటర్విట్స్ నుండి అనిల్ మరియు వారి బృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం ఆసక్తి ఈ శిబిరాన్ని మరింత విజయవంతంగా మార్చాయి.

### ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి శ్రేణులు...

**సూర్య రామడుగు**



పహల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ రామడుగు మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో హిందువులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హిందువుల మీద దాడి పరికిపంద చర్య అని తీవ్రంగా ఖండించారు. హిందువుల మీద దాడులు జరుగుతుంటే కనీసం ఏ పార్టీ స్పందించడం లేదని, హిందువుల కోసం మాట్లాడే పార్టీ, హిందువుల పక్షాన కొట్లాడే పార్టీ ఒక బీజేపీ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, కారుపాకల అంజిబాబు, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, వంచ మనోజ్, సుదగోని మహేష్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, రాగం కనకయ్య, బొజ్జ తిరుపతి, అనుపురం శంకర్ గౌడ్, భూస మధు, చేవెళ్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసిన విహెచ్పి నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జమ్మూ కాశ్మీర్లో హిందూ పర్యటకులపై ఉగ్ర మూకల దాడిని విశ్వహిందూ పరిషత్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అనంత్ నాగ్ జిల్లా పహల్ గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయగా దాదాపు 27 మంది హిందూ పర్యటికులు మరణించగా మరికొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ దాడిని విశ్వహిందూ పరిషత్ జగిత్యాల నగర శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పర్యాటకులను కులం రాష్ట్రం కాకుండా కేవలం హిందూ మతం ఆధారంగా హిందు పర్యటికులపై కక్షపూర్వకంగానే ప్రణాళిక బద్ధంగా దాడి చేసి వారి మరణానికి కారణమైనటువంటి ఉగ్రవాదులను బహిరంగంగా వారిని ఎన్కౌంటర్ చేయాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఉగ్ర మూకల దాడిలో మరణించిన హిందువులక్కు జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద బుధవారం కొవ్వొత్తుల నివాళి అర్పించి అనంతరం దాడి చేసిన ఉగ్రవాదు దిష్టిబొమ్మలు దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంల జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ జిల్లా, సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు నగర కార్యదర్శి పరందాం, బజరంగ్దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ శ్రీధర్, రాజేందర్, దుర్గం కృష్ణ, భూమేష్, విశ్వనాథ్, విగ్నేష్, వికాస్, బిజెపి సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడే ను విజయవంతం చేద్దాం.....

## - కరపత్రలు ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రములో ఈ రోజు మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రలను ఆవిష్కరించడం జరిగింది మండల కేంద్రనికి కార్మికులు పెద్దేత్తున తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమని ప్రధాన వక్త గా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు గారు వస్తున్నారని తెలిపారు ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. కార్మికుల పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటున్న తీరును ఖండిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేస్తూ నాలుగు లేబర్ కోడులు తీసుకో రావటమే కాకుండా కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమం చేపట్టాలని అన్నారు మే 1న అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం మేడే గ్రామ గ్రామాన వాడవాడల ఎర్రజెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు,అనంతరం మేడే జయప్రదం చేయాలని కోరుతూ ఆయన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మికులను యజమానులకు పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు చెంప పెట్టు కావాలని అన్నారు కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఇవ్వకపోగా కార్మిక చట్టాలను సవరించి ప్రశించే హక్కును సంఘాలు ఏర్పాటు చేసే హక్కును రద్దు చేస్తున్నారని ధ్వజమెత్తారు కార్మిక చట్టాలను సవరణ చేస్తే 8 గంటల స్థానంలో 12 గంటల పని దినాలు అమలు అవుతాయని అన్నారు కార్మికులపై పని గంటలు పెంచి పెట్టుబడిదారులకు ఆదాయాన్ని సమకూర్చడానికి కేంద్రమే లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదని విమర్శించారు సవరించిన కార్మిక చట్టాలు అమలులోకి వస్తే సంపద కేంద్రీకరణ పెరుగుతుందని ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు పెరుగుతాయని హెచ్చరించారు కార్మిక వర్గం కార్మిక చట్టాల సవరణపై తిరగబడకపోతే కార్మికులు యజమానులు పెట్టుబడిదారులకు బానిసలుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు చట్టాలు అమలులోకి వస్తే ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటీకరణ విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు చట్టాల వల్ల రిజర్వేషన్లు ఎత్తివేస్తారని దీని వల్ల సామాజిక వివక్ష ఇంకా పెరుగుతుందని హెచ్చరించారు కార్మిక వర్గ ఐక్యత సమరశీల పోరాటాల ద్వారా మాత్రమే కార్మిక చట్టాల సవరణకు ఇన్ని సంత్సరాలుగా కేంద్రం వెనుకడుగు వేసిందని కానీ మళ్ళీ ఇప్పుడు చట్టాల సవరణ కు పార్లమెంటు ఆమోదం ద్వారా మరోసారి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని అన్నారు దేశం ఎదుర్కొంటున్న అనేక రకాల సంక్షోభాలను పెడచెవిన పెట్టి కార్మిక చట్టాల సవరణ ద్వారా పెట్టుబడుదారి సేవలో తరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే నిర్వహించాలన్నారు.మే 1న అంతర్జాతీయ కార్మిక కష్ట జీవుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకట్,నాయకులు రాజేల్లయ్య, నరేందర్,దేవయ్య గ్రామ పంచాయతీ కార్మికులు నర్సయ్య,వినీత్,నాగేష్,హమాలీ సంఘం నాయకులు రాజేశం నాయకులు శంకర్ అంజయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.

**సూర్య యైటింక్లైన్ కాలనీ.**



పెద్దపలి జిల్లా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు నిన్న రాత్రి ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పహగంవ్ వద్ద టూరిస్ట్ లపై దాడి చేసి 27 మందిని పోట్లన పేటుకున్న సంఘటన యావత్ భారత దేశాన్ని కలిచి వేసింది. ఈ సంఘటనను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేసి, ఈ ఉగ్రవాద దాడికి నైతిక బాధ్యత వహిస్తూ దేశ ప్రధాని మోడీ, దేశ హెూం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రాజీనామా చేయాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది , ఇటీ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మారెలి రాజిరెడ్డి, శంకర్ నాయక్, మహిళ నాయకురాలు ఇరికి రాజేశ్వరి, బండారి సునీత , డివిజన్ నాయకులు దేవులపల్లి చక్రపాణి, మార్క రాజు, అనుము రాములు, తిరుపతి రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, రాజు కుమార్, యాదగిరి తిరుపతి, రేశవేణీ కేశవులు, ఉపాధ్యక్షుడు సారయ్య, యూత్ నాయకులు ఫాయజ్, అప్సర్, రాకేష్, హరి హరి, ప్రశాంత్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బీరప్ప పండుగ ఉత్సవాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో బీరప్ప పండుగ ఉత్సవాలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఎడ్ల బండ్ల పై డోలు వాయిద్యాల మధ్య పాలపోరక తీసుకవచ్చి బీరన్న గుడి వద్ద పచ్చని పందిరి పై వేశారు. అనంతరం బీరన్న ఆలయంలోని దేవతా మూర్తుల విగ్రహాలకు బీర్ల పూజారులు, గొల్ల కురుమలు పాలు, నెయ్యి, జాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి, భూలక్ష్మి, శ్రీదేవి, విగ్రహాలతో పాటు పోచమ్మ, హనుమాన్, వరాలమ్మ, పెద్దమ్మ, పర్వాతాల మల్లిఖార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ, లస్మిదేవరా ఆలయాలతో పాటు తదితర ఆలయాల్లో గొల్ల కురుమలు జాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం బీర్ల పూజారుల విన్యాసాలతో కన్నుల పండువగా వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో గొల్ల కురుమల కులబాందవులు పాల్గొన్నారు.



### సింగరేణిలో జనరల్ మజ్దూర్లు కాదు... జనరల్ అసిస్టెంట్లు

**- కార్మికుల కోరిక మేరకు డిజిగ్నేషన్ మార్పు**

**- సీఅండ్ ఎండీ బలరాం నాయక్ నిర్ణయం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కేటగిరి-1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 23వ తేదీన ఉత్తరులు జారీ చేసింది. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్కులర్ జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరీ-1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తే దారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. కనుక వీరిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం చేశారు. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు గా పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ కు కార్మికులు, కార్మిక సంఘాలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి.

### మహిళలు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య గంగాధర**



ప్రతి మహిళ తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ తమ ఆర్థిక ఎదుగుదలకు ఎవరి మీద ఆధారపడకుండా, తమ స్వంత కాళ్లపై నిలబడాలని, మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మాజి సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి అన్నారు.
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గట్టుభూత్కూరు గ్రామంలో ఫాతిమానగర్ ఆడొరేషన్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఉపాధ్యక్షులు కంకణాలు రాజగోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు, ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో అనేక సమస్యలు ఉంటాయని, ఆ సమస్యలను చూసి బెదరకుండా,నేను ఇది సాధిస్తా అని ఖచ్చితంగా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కృషి చేస్తే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,గ్రామస్తులు,మహిళలు,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**-వడ దెబ్బకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోండి**

**- నూక రమేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఈరోజు సెంటినరీ కాలనీలో జరిగే వారా సంతకు వచ్చే వర్తకులకు, ప్రజలకు శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. వేసవి కాలంలో ఎండలు ఎక్కువ ఉండడం వల్ల వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున, వడదెబ్బ తలగకుండా ఆహారపు అలవాట్లు,నీరు, పండ్లు ఎక్కువ తినాలని ప్రజలకు మరియు వర్తకులు జాగ్రత్తలు చెబుతూ మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూక రమేష్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,డాక్టర్ శరణ్య యాదవ్,బుగ్గజి, గుండారం రాజయ్య, కె.సమ్మయ్య, మహేందర్ రెడ్డి, శరవణం,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య మంథని రూరల్**

మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు,మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు, జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు.శుభ్రపర్చి, ఆరబెట్టిన, 17 శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలని సూచించారు.కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు,సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో మెలిగి ధాన్యం కొనుగోళ్లు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ , ఏ.డి.ఏ అంజని, తహసిల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి.నరేష్,సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు

**సూర్య మంథనిరూరల్**



మంథని మండలం కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో శ్రీ శ్రీకృష్ణ భగవానుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్,దుద్దిళ శ్రీనుబాబు పాల్గొన్నారు.
అనంతరం ఆయన శ్రీ వెంకటశ్వర స్వామిని దర్శించుకుని, ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు.అనంతరం శ్రీనుబాబుకు అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐలి ప్రసాద్, పెండ్లి రమాదేవి, ముస్కుల సురేందర్ రెడ్డి, సాదుల శ్రీకాంత్, ఆరెల్లి వరుణ్ తో పాటు ముస్కుల రామ్ రెడ్డి, ముసిపట్ల ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలలో సింగరేణి విజయ దుందుభి

**- అత్యుత్తమ ఫలితాలు సాధించిన సింగరేణి మహిళా జూనియర్ కళాశాల - ఇంటర్ ద్వితీయలో 80 శాతం, ఇంటర్ ప్రథమలో 73 శాతం ఉత్తీర్ణత**

**- ఇంటర్ విద్యార్థిని హాసిని 992 మార్కులతో సరికొత్త రికార్డు - రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు**

**- అభినందనలు తెలిపిన సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంగళవారం నాడు విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.07 శాతం సాధించి తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూనియర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బై.పి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పీ.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నశ్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

**ఛైర్మన్ అభినందనలు : -**

సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బ లరామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మరియు డైరెక్టర్ (పి. పి. మరియు పా) కే.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలియజేశారు.

## సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ ఎన్.బలరామ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పి.పి మరియు పా) కె.వెంకటేశ్వర్లు, సి.పి.పి. ఎ.మనోహర్, కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 1975వ సంవత్సరంలో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాక సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివిన అనేకమంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారు. నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాల గా, పీజీ కళాశాలగా కూడా ఎదిగింది. తొలుత ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉంది. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. హాస్టల్ వసతి, క్రీడా మైదానాలు, మంచి ప్రయోగశాలలు, ఆడిటోరియం వంటి అత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఈ కళాశాల కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో చదువులోనూ, క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తూ వస్తోంది. గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునా పలు రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## విద్యార్థులను అభినందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన నర్ర మానస అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల స్థాయిలో 955 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోంఢ్ర రామచంద్ర రెడ్డి బుధవారం శాలువా కప్పి సన్మాని0చారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ చదువుతుండగా మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు వెలువడగా మండల స్థాయిలో మొదటి స్థా నం సాధించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రం చెందిన ఏలేటి మాధవి రాజేశ్వర్ రెడ్డిలకు వైశ్రిత ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరం లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంఢ్ర రామచంద్రారెడ్డి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం మహిపాల్,ఉప్పు మహేష్,ఆనంద రెడ్డి, ముతునూరి సతీష్,చిరంజీవి ఉన్నారు.



## ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలి

**- ఎ.పి.ఎ. జి.యం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో వచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు గనిలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన నలుగురు డిపెండెంట్లకు కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను బుధవారం జి.యం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో లిఅడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, కె.నర్సింహాచారి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.ముఖ్యంగా యూకేజీ విద్యార్థులు వారి మాటలతో అందరి మనసులను గెలిచాయి.ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభకు మెరుగైన వేదికను అందించేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడారంగాలలో విద్యార్థులు పాల్గొనడం ఎంతో ముఖ్యమని మేము నమ్ముతాం అని అన్నారు.ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ శేఖర్,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలబాలికల ప్రతిభను ప్రశంసించారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి.

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు చదవడం రాయడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పై తరగతులకు చెందిన తెలుగు,హిందీ పుస్తకాలు విద్యార్థులకు అందించి వాటిని తిరిగి పాఠశాల ప్రారంభం నాటికి వాటిని చదవడం రాయడం చేస్తూ భాష పట్ల ప్రావీణ్యం పెంచుకోవాలని, ప్రమాదాల వైపు పోకుండా తల్లి దండ్రుల సంరక్షణలో ఉండాలని కోరారు. 2024-25. విద్యాసంవత్సరం %ఖీాచీ% లో ఓదెల మండలం %వీజుూ% సమర్ధ వంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఓదెల 3 వ స్థానం లో నిలిపినందుకు %ణజుూ% చేతుల మీదుగా ప్రశంస అందుకున్న %వీజుూ% కు గ్రామస్తులు, విద్యార్థుల తల్లి దండ్రులు శాలువాతో సన్మానం చేశారు.ఈ సమావేశం లో కనగర్తి మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కొట్టి రెడ్డి మహేందర్ రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు తాళ్లపెల్లి శ్రీనివాస్, జాగిరి కిషోర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లింద్రులు పాల్గొన్నారు.

## చదువుపై శ్రద్ధ ఉంచి విజయం వైపు ప్రయాణించాలి ,ఎస్సై రమేష్

**సూర్య ఓదెల**

కనగర్తి జెడ్ పి హెచ్ స్ లో నిర్వహించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మీటింగ్ లో భాగంగ స్థానిక ఎస్సై రమేష్ హాజరై విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు అందించారు . విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉండాలని తల్లిదండ్రులను పెద్దలను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలని సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి చదువు మీద శ్రద్ద పెట్టి లక్ష్యం దిశగా పయనించాలి మొబైల్ ఫోన్ ను మంచి పనులకు వాడాలని, మొబైల్ ఫోన్ లో అశ్లీల వీడియోస్ చూడద్దు అని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్ లో విద్య కి సంభందించి వీడియోస్ చూడాలి. సైబర్ నేరాల గురించి తగిన అవగాహన కలిగి ఉండాలని, మొబైల్ లో డబ్బులు వచ్చినట్టుగా చెప్పి గుర్తు తెలియని వ్యక్తులు మోసాలు చేస్తున్నారని అందుకు గాను 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ రమేష్, టీచర్స్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు..దండుగా కదులుదాం

**- ఈ నెల 27 న వరంగల్ లో భారీ కేసీఆర్ సభ**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు**

**- పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న కమాన్ పూర్ బీఆర్ఎస్ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలకేంద్రంతో పాటు, గుండారం, రొంపికుంట, నాగారం గ్రామాల్లో బుధవారం, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ %ు% మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు ఈ నెల 27న ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, పలు చోట్ల అంటించడం జరిగింది. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 27 వరంగల్లో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభకు ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు దండుగా కదిలిరావాలని, ఈ సభ చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని అన్నారు. రజతోత్సవ మహాసభకు ప్రతి వాడవాడలా నుంచి తరలిరావాలని కోరారు. పదేండ్ల కేసీ ఆర్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథ కాలతో రైతులు, మహిళలు, వృద్ధులు వివిధ రంగాల వారు సంతోషంగా జీవనం సాగించారని అన్నారు. రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, గురుకులాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేశాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రావడంతో పంటలు పుష్కలంగా పండాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రైతులు, ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ బీఆర్ఎస్ మండల నాయకులు, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి–ఆర్‌విఎన్‌ఎల్ ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం

- రాష్ట్రాల పరస్పర సహకారంతో ఇంధన రంగంలో విప్లవం
- వచ్చే నెల 2వ వారంలో సింగరేణి థర్మల్ ప్లాంట్కు శంకుస్థాపన
- రాజస్థాన్‌తో ఒప్పందంలో భాగంగా ఏర్పాట్లు
- త్వరలో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు, ఎండీ నియామకం పూర్తి
- రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్‌తో భేటీ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ మధ్య ఇటీవల జరిగిన 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఒప్పందమే గొప్ప నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. తెలంగాణ- రాజస్థాన్ మధ్య గతంలో చేసుకున్న సోలార్, థర్మల్ విద్యుత్ ఒప్పందాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళ వారం సాయంత్రం భేటీ అయ్యారు. తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి గొప్ప నిదర్శనమని పేర్కొంటూ దీన్ని వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేలా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ముఖ్యంగా ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పనున్న 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లలో ఒకటైన సింగరేణి 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణపు పనులకు వచ్చే నెల రెండో వారంలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బీహెచ్ ఈ ఎల్కు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు కంపెనీలు సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.అలాగే రాజస్థాన్ లో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల కోసం భూ పరిశీలన ఒక సారి పూర్త యిందని, మరో సారి అధికారుల బృందం అక్కడికి వెళ్లి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇరు రాష్ట్రాల్లోని భౌగోళిక పరిస్థితులను గొప్ప అవకాశంగా మార్చుకోవడానికి చేసుకున్న ఈ ఒప్పందంలో పేర్కొన్న విధంగా విద్యుత్ ప్లాంట్లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడం ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి వీలవుతుందని అభిప్రాయప డ్డారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో హరిత ఇంధన ఉత్పత్తి దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోందని, 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రస్తావించారు.ఇరు రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుపై మంచి పురోగతి ఉండటంపై రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఒప్పందం అమలులో భాగంగా ఆర్ వి యూ ఎన్ ఎల్ నుంచి కూడా సమన్వయ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్లు, రాజస్థాన్ ఆర్ వి యూ ఎన్ ఎల్ చీఫ్ ఇంజినీర్ వి.పి గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ (ఐసీఐ) రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి ఉచిత మోటివే షనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులకు ఇంటికి వెళు తున్నారని, సెలవులు 50రోజులు ఉన్నందున విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కరిలో ఒక్కో రకంగా ఉంటుంది కాబట్టి ఈ సెలవుల సమయంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఏ విషయాలు ఎక్కువగా ఆలోచిస్తారో అవే పనులు చేస్తారని, దానికి సంబంధించిన విషయాలు ఎక్కువ తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారని అన్నారు. ఎప్పుడయితే లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారని అన్నారు. విద్యార్థులు సాధించలేనిది అంటూ ఏమి ఉండద న్నారు. ప్రస్తుతం పరిస్థితులలో చాలా మంది తమకు ఉన్న సమయాన్ని వారికీ అవసరం ఉన్న దానికోసం కాకుండా వారికి ఎలాంటి సంబంధం లేని దానికోసం వేస్ట్ చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మరిచిపో కుండా హాలిడేస్ తరువాత కొత్త తరగతిలోకి అడుగు పెడుతారు కాబట్టి ఈ సెలవుల సమ యంలో కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు. పెద్దలను గౌరవించడం అలవరచుకోవాలన్నారు. ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ మాట్లాడుతూ సెలవుల సమయంలో తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని, అమ్మకు ఎప్పుడు సహాయం చేస్తూ ఉండాలన్నారు. బంధువులు, పెద్దలు మెచ్చుకునేలా తయారు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభతో పాటు అధ్యాపకురాళ్లు, ఉపాధ్యాయులు హాజరై, ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతిని, ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్‌ని ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

- వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**సూర్య, బోయినపల్లి**

వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని బోయిన్ పల్లి మండలం విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బొలగం శ్రీనివాస్ కోరారు. బుధవారం విలాసాగర్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ విద్యా సంవత్సరం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొలగం శ్రీని వాస్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో బయటకు చూసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం ఈ వేసవి సెలవుల్లో మన పాఠశాల ఆవరణలో సమ్మర్ క్యాంపు క్రీడా శిక్షణ శిబిరాలతో పాటు కంప్యూటర్ శిక్షణ కూడా సైతం ప్రవేశపెట్టిందని,అట్టివాటిని వినియోగిం చుకొని విద్యార్థులు క్రీడా, కంప్యూటర్ రంగంలో మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే మంచి గుర్తింపుశ లభిస్తుందని, అదేవిధంగా సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర భవిష్యత్తులో పోషించి గ్రామానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మాదిరెడ్డి, రాజిరెడ్డి, కర్ణ వత్తుల శోభారాణి, కట్ట వెంకట హనుమాన్, మీ రియాల్ కార్ శ్రీనివాస్, వైద్య సురేందర్ రెడ్డి, కారణాటి మధుసూదన్, ఆకారపు జ్యోత్స్న రాణి, భూక్య ప్రకాష్, పాక మోహన కృష్ణ, చిట్టంపల్లి లక్ష్మయ్య, పిడిపంతం ప్రభాకర్, ఆర్ట్ శెట్టి స్వర్ణలత, క్రాఫ్ట్ కేశవరాజు శమంత కమని, జూనియర్ అసిస్టెంట్ మమ్మద్ షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

- అధిక సంఖ్యలో పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు



**సూర్య, బోయినపల్లి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో నిర్వహించారు. మొదటి రోజు ఎస్బిఐ విలాసాగర్, యూనియన్ బ్యాంక్ బోయినపల్లి శాఖలకు సంబంధించిన గ్రామాలకు ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ, మైనార్టీ,క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్లకు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు అధిక సంఖ్యలో ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, ఈబిసి నిరుపేద నిరుద్యోగులు భారీగా తరలివచ్చారు. ఇంటర్వ్యూలకు వచ్చిన వారికి ఎంపీడీవో జయశీల అన్ని ఏర్పాట్లను చేసి అధిక సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేశారు. వివిధ వ్యాపారాల కోసం దరఖాస్తు చేసుకున్న 730 మందిలో ఇంటర్వ్యూలకు 492 మందిహాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల తహసిల్దార్ నారాయణరెడ్డి,మండల పంచాయతీ అధికారి శ్రీధర్ సూపర్డెంట్ రవీందర్, ఐకెపి ఎపిఎం జయసుధ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహేందర్, ఎస్బిఐ మేనేజర్ సురేందర్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు దంపతుల పెళ్లిరోజు వేడుకలు



**సూర్య, బోయినపల్లి**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్రావు పెళ్ళిరోజు వేడుకలు కరీంనగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బోయినపల్లి మండల నాయకులు పూల బొకేలు ఇచ్చి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కట్ చేసి ఆయన నివాసంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మాజి జెడ్పిటిసి కొనకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చిందం రమేష్, ముద్దం రవి, నల్లగొండ అనిల్ కుమార్, అహ్మద్ హుస్సేన్, కట్ట లింగయ్య ఉన్నారు.


## ఘనంగా బీఆర్ఎస్ నేత 'చెల్మెడ' జన్మదిన సంబరాలు



**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మ దిన వేడుకలను వేములవాడ పట ్టణంలో బుధవారం పట్టణ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు చల్మెడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, జోగిని శంకర్, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్ర కోల వెంకటేశం, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, గుడిసె సదానందం, మాడిశెట్టి కృపాల్, చేపూరి రవి,పైడి శ్రీనివాస్,పోతు అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, రవిచంద్ర గౌడ్, సయ్యద్ బాబా, రఫీక్, దేవరాజు,బత్తుల మహేందర్, సంతోష్, పార్వతి మహేష్, సాయి, ప్రమోద్, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు



**సూర్య, రుద్రంగి**

వేములవాడ బీఆర్ఎస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనంˆసింహా రావు 63వ జన్మదిన వేడుకలను బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప రాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులు ఘనంగా నిర్వహిం చారు. చల్మెడ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి నాయకులు సంబురాలు జరుపుకున్నారు.

# పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి

## -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య ఎలిగేడు**

గ్రామాల అభివృద్ధి, పేదప్రజల అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పేర్కొన్నారు. మండలంలోని సుల్తాన్ పూర్ లో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ. 33 లక్షల నిధులతో విద్యార్థులకు నిర్మిం చిన డైనింగ్ హాలు ప్రారంభించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు,నిరుపేదలు మోసానికి గురయ్యారని తెలిపారు. నియోజక వర్గంలో రూ.3వేలకు పైగా ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక లభించడం వల్ల సామాన్య ప్రజలకు భారంగా మారిందన్నారు. ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన వెంటనే ఇసుకపై దృష్టి సారించి కేవలం



1200 రూపాయలకే ట్రిప్పు లభించేలా చర్యలు తీసుకొని సామాన్యులకుఅందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రతి నాయకుడు సేవా దృక్పథంతో పనిచేసినప్పుడే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంటుందన్నారు సుల్తాన్పూర్ గ్రామానికి 15 నెలల కాలంలోనే రూ.ఒక కోటి 10 లక్షల నిధులతో సీ సీ రోడ్లు, రూ. 50 లక్షల పైగా నిధులతో ప్రభుత్వ పాఠశాలలో గదుల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలుకావాలని కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్లే రైతులకు, నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయ న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ప్రారం భించి, ప్రజలకు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తూ దేశంలోని ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావు ఎంఈఓ నరేంద్ర చారి మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, నాయకులు కార్య కర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు

## - దళితమోర్చ రాష్ట్రాధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి, ఆయనను అనేక అవమానాలకు గురిచేసిన విదేశీ బానిసత్వాన్ని పునికిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరెత్తే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. రాజ్యాంగ అవగాహన సదస్సులో భాగంగా రంగంపల్లిలోని సాయిగార్డెనులో అంబేద్కర్ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ పల్లె సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక పార్టీగా బిజెపి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటేలా పార్లమెంటులో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం, పంచ్ తీర్థ్ పేరుతో పర్యాటక స్థలాలను నిర్మించడం, స్మృతివనాలను నెలకొల్పడం వంటి అద్భుతమైన పనులు ప్రధాని నరేంద్రమోదీ చేతిలో రూపుది ద్దుకున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ



పాలనలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి, సొంత అజెండాను అమలు చేసి, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని తెలిపారు. ప్రస్తుతం అదే పార్టీకి చెందిన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపా డాలంటూ నోటు పుస్తకాన్ని చూపిస్తూ ఆందోళన చేపట్టడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తమ ఇంటి పనిమనిషిని అంబేద్కరుపై పోటీకి దించి ఓడించిన నీచపు ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందని మండిపడ్డారు. అంబేద్కరుకు నిజమైన వారసుడిగా నరేంద్రమోదీ పేరు సుస్థి రం చేసుకున్నారని స్పష్టం చేశారు. అంబేద్కరుకు భారతరత్న ఇవ్వాలని లోకసభలో సిఫారసు చేసిన బిజెపిపై విషంచిమ్మడం కాంగ్రేసుకు అలవాటయ్యిందని దుయ్యబట్టారు. పశ్చిమ బెంగాలులో రాజ్యాంగంపై దాడి జరుగుతోంటే, దళితులు, గిరిజనుల మానప్రాణాలను జిహాదీ ముస్లీములు దోచుకుంటుంటే పల్లెత్తు మాట మాట్లాడని రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడతం దయ్యాలు వేదాలు వల్లించి నట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల, అంబేద్కరు పట్ల కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం బయటపడుతోందని, త్వరలోనే ఆ పార్టీకి సమాధి కట్టడం ఖాయమని ఇరువురు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, కంకణాల జ్యోతి బసు, మచ్చ విశ్వాస్, మిట్టపల్లి సతీష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సిరిసిల్ల శంకర్, అరికెల లక్ష్మణ్, పర్శ సమ్మయ, వెల్లంపల్లి శ్రీనివాస్, జంగ చక్రధరరెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, రమేష్, నారా యణస్వామి, కరుణాకర్, ఓదేలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో అంగరంగ వైభవంగా 30వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్థానిక ప్రగతి పాఠశాల 30 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండేలా తల్లిదండ్రుల కృషి చేయాలని కోరారు. అంతకుముందు డిఇఓ మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థినీ విద్యార్థులకు అబాకస్, ఐఐటి, ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు 30 సంవత్సరాల వార్షిక నివేదిక పాఠశాల కేశవరెడ్డి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహకారంతో సీబీఎస్ఈ ఇంటిగ్రేటెడ్ సిలబస్ విద్యా బోధన ఉంటుందని పోషకులకు వివరించారు అలాగే 1995 నుండి ప్రగతి విద్యాసంస్థల ప్రగతిని వీడియో రూపంలో పోషకల ముందు ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఇంకా యూకేజీ విద్యార్థులకు అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి సర్టిఫికెట్లను అంద జేశారు. విద్యార్థిని విద్యార్థుల చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు మల్లో జుల విజయానంద్, టీబీజీకేఎస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి, డాక్టర్ విజయకుమార్, నాగరాజా కుమారి, పాఠశాల హెడ్మాస్టర్ రాము, నారాయణ శర్మ, ఈశ్వర ప్రసాద్, పాశం ఓదెలు యాదవ్, పాధ్యాయుని ఉపాధ్యాయులు పోషకులు పెద్ద సంఖ్యలో వార్షికోత్సవ కార్యక్రమంలో ఆనందంతో పాల్గొన్నారు.

# తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

- ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం
- గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులు బాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్ష వాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్ మరియు మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్ డి ఏ లో 50 శాతం) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ & పియం) ఈ నెల 23న ఈ సర్క్యులర్‌ను జారీ చేశారు.

# పదోన్నతిపై వెళ్ళిన అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 లో ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహించి జనరల్ మేనేజర్ (ఐ&పిఎం) కార్పొరేట్ ఏరియాకు పదోన్నతి పై జిఎంగా వెళ్ళిన సుంకర.మధుసూసుదన్ ను జిఎం కార్యాలయంలోని కన్ఫరెన్స్ హాల్ నందు జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్యతోపాటు ఏరియాలోని అధి కారులు శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అంద జేశారు.ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 లో ప్రాజెక్ట్ అధికారిగా ఎంతో సమర్థవంతంగా పని చేశారని, మెగా ప్రాజెక్ట్ ఉత్పత్తి, ఉత్పాదకతకు ఎంతగానో కృషి చేసి, పదోన్నతి పై జనరల్ మేనేజర్ (ఐ&పిఎం) కార్పొరేట్ గా వెళ్ళిన చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజినీర్ నరసింహరావ్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏజెంట్ వకీల్ పల్లి ఏ.నెహ్రూ, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, డిజిఎం వర్క్ షాప్ విజయ్ కుమార్, ఓసిపి 3 మేనేజర్ భారత్ కుమార్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్ ఇంజినీర్లు రామ కిషోర్, జనార్ధన్, ఐటీ ప్రోగ్రామర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతో ముచ్చటించిన కవితక్క

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క బుధవారం సాయంత్రం సెంటినరీ కాలనీకి వచ్చారు. స్థానిక టీబీజీకే ఎస్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు పింగిలి సంపత్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆమె ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో ఆమె కొద్దిసేపు ముచ్చటించారు.

# సింగరేణి హైస్కూల్‌లో సర్వే మజ్దూర్ పోస్టులకు వ్రాత పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

8 ఇంక్లైన్ కాలనీలోని సెక్టార్-3 సింగరేణి కాలిరీస్ ఉన్నత పాఠశాలలో 3



ఇంటర్నల్ సర్వే మజ్దూర్ పోస్టులకు వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఈ వ్రాత పరీక్షలకు 90 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని 80 మంది పరీక్షలకు హాజరైనారు.ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, పాఠశాల హెడమాస్టర్ ఎన్. సుందర్ రావు పాల్గొన్నారు.